# కరీంనగర్ వార్త

మంగళవారం 10, జనవరి 2023 | 16 పేజీలు


## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



8లో...

# వణికిస్తున్న.. చలి



రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతుండడంతో ప్రజలు వణికిపోతున్నారు. గత మూడు రోజులుగా ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి తగ్గాయి. రాత్రి ఉష్ణోగ్రతలు మరింత పడిపోవడంతో జనం గజగజ వణుకుతున్నారు. సాయంత్రం 5 గంటలు కాగానే చలి ప్రారంభమవుతుంది. క్రమక్రమంగా రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. ఉదయం 10-11 గంటల వరకు చలి తీవ్రత తగ్గడం లేదు. వివిధ పనులకు వెళ్లే వారు నానా అవస్థలు పడుతున్నారు. ద్విచక్రవాహనాలపై వెళ్లాలంటే మరింత ఇబ్బందికరంగా తయారైంది. ఉదయం 10 గంటల తరువాతే వాహనాలపై వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. సాయంత్రం 7-8 గంటలు కాగానే ఇంటి ముఖం పడుతున్నారు.

### ఒక్కసారిగా తగ్గిన ఉష్ణోగ్రతలు
### మంచు తీవ్రతతో రాకపోకలకు ఇబ్బంది

మరో మూడు, నాలుగు రోజుల పాటు చలి తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొనడంతో జనం ఆందోళన చెందుతున్నారు. సంక్రాంతి ముందు చంకలెత్తలేనంత చలి ఉంటుందని సామెత ఉంది. సదరు సామెత ప్రస్తుతం రుజువు అవుతుందని పలువురు పేర్కొంటున్నారు. సాయంత్రం కాగానే స్వెట్టర్లు, కుళాయిలను ధరిస్తున్నారు. ఉదయం కూడా వాటిని వేసుకునే పనుల్లో నిమగ్నం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాత్రి వేళల్లో ఇళ్లల్లో ఫ్యాన్లు కూడా వేసుకోవడం లేదు. రెండు, మూడు దుప్పట్లు కలిపి కప్పుకుని పడుకుంటున్నారు. దీనిని బట్టి చూస్తే చలి తీవ్రత ఎంతగా ఉందో అర్థమవుతుంది. ఫ్రిజ్‌లను కూడా బంద్ చేసి ఉంచుతున్నారు. మధ్యాహ్నం సమయంలో మినహాయిస్తే మిగిలిన సమయాల్లో అంతగా ఉపయోగించడం లేదు. ముఖ్యంగా పూరి గుడిసెలు, రేకుల ఇళ్లల్లో ఉండే వారు చలితో గజగజ వణుకుతున్నారు. వృద్దులు మరింత ఇబ్బందులు పడుతున్నారు.



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:

2లో..

### సింగరేణి సీఎండీ శ్రీధర్‌కి, డైరెక్టర్ బలరాం నాయక్‌ల
# పదవి పొడిగింపు




2వ పేజీలో...

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల జారీ

**రామగిరి, జనవరి09, ప్రభాతవార్త:** దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి సంస్థ సీఎండీ, మేనేజింగ్ డైరెక్టర్‌గా నడిమెట్ల శ్రీధర్ ఐఏఎస్ గత 2015జనవరి నుంచి రాష్ట్ర సీఎం ప్రత్యేక శ్రద్దతతో కొనసాగుతున్న విషయం విధితమే. కాగా సీఎండీ శ్రీధర్ పదవీకాలం గత సంవత్సరం డిసెంబర్ 31తో ముగిసింది. ఈక్రమంలో మరో ఏడాది పదవీకాలం పొడిగింపుకు రాష్ట్ర సీఎం కేసీఆర్ ఆదేశాలతో సీఎస్ సోమేశ్‌కుమార్ కసరత్తును చేస్తున్నట్లు వీశ్వసనీయంగా తెలుస్తోందని.? వార్త కథనంలో ప్రచురించింది. అదే విధంగా సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సీఎండీ నడిమెట్ల శ్రీధర్ ఐఏఎస్‌కి నమ్మిన బంటుగా డిప్యూటేషన్‌పై 2018డిసెంబర్ 15నుంచి సింగరేణి సంస్థలో ఫైనాన్స్ డైరెక్టర్‌గా నేనావత్ బలరాం నాయక్ (ఐఆర్‌ఎస్) కొనసాగుతూ సంస్థ అభివృద్ధిలో కీలకంగా పని చేస్తున్నారు.

## ఆపరేషన్ స్మైల్ ప్రొగ్రామ్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్



2లో...

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** అపరేషన్ స్మైల్ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అదేశించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో అపరేషన్ స్మైల్ - 9 కార్యక్రమంలో భాగంగా అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశంను జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

### 18 నుంచి జిల్లాలో కంటి వెలుగు
# రెండో విడత కార్యక్రమం

- స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి
- జిల్లాలోని 6 లక్షల 19 వేల 530 మందికి కంటి పరీక్షలు
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 09, ప్రభాతవార్త:** 18 నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లాలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వెల్లడించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం సన్నాహక ఏర్పాట్లపై సంబందిత ప్రభుత్వ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.



2వ పేజీలో...

# సింగరేణి సీఎండీ శ్రీధర్‌కి, డైరెక్టర్ బలరాం నాయక్‌ల పదవీ పొడిగింపు

మొదటి పేజీ తరువాయి...

కాగా ఆయన పదవీకాలం కూడా గత సంవత్సరం డిసెంబర్ 15తో ముగియనుండగా మరో ఏడాదికాలం మరో ఏడాదికాలం పొడిగింపుకు కసరత్తు సాగుతున్నట్లు వీశ్వసనీయంగా తెలుస్తోందని.? ఈక్రమంలో వీరిద్దరి పదవీకాలం మారో సంవత్సరం మారో పాటు పొగిడింపు అనే కథనాలను "వార్త దినపత్రిక"లో గత నెల 21,22 తేదీల్లో "సింగరేణి సీఎండీ పదవీకాలం పొడిగింపుకు కసరత్తు.?" "డైరెక్టర్ బలరాం పదవీకాలం పొడిగింపు.." అని ప్రముఖంగా వరుసగా రెండు రోజుల పాటు ప్రచురించింది. అదే విధంగా "వార్త దినపత్రిక"లో చెప్పిన అక్షర జోస్యాలు సింగరేణి సీఎండీ నడిమెట్ల శ్రీధర్ ఐఏఎస్, డైరెక్టర్ ఫైనాన్స్ నేనావత్ బలరాం నాయక్ (ఐఆర్ఎస్) పదవీ కాలాలను మారో సంవత్సరం పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచాయి. కాగా ముందుగానే "వార్త దినపత్రిక" చెప్పిట్టు డైరెక్టర్ ఫైనాన్స్ నేనావత్ బలరాం నాయక్ (ఐఆర్ఎస్) పదవీకాలంను జనవరి 03న, అదే విధంగా సీఎండీ నడిమెట్ల శ్రీధర్ ఐఏఎస్ పదవీకాలంను సోమవారం పెంచింది.

**సేవకు గుర్తింపు డైరెక్టర్ బలరాం నాయక్ పదవీ పొడగింపుకు కారణాలు..:** సింగరేణి సంస్థలో డైరెక్టర్ ఫైనాన్స్ నేనావత్ బలరాం నాయక్ (ఐఆర్ఎస్)ను మారో సంవత్సరం పాటు కొనసాగించడంకు కొన్ని కారణాలని తెలుస్తోంది అవింటంట్టే.. సంస్థ సీఎండీతో పాటు కార్మికుల్లో మంచితనం నేనావత్ బలరాం నాయక్ చొరగొన్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన చేస్తున్న పనితీరుతో పదవీకాలం మారో సంవత్సరకాలంపాటు పొగిడింపు అని, అదే విధంగా ప్రసుత్తం ఈ ఆర్థిక సంవత్సరంకు నిర్దేశించుకున్న లక్ష్యం 70మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేరుకోవడంలో కొత్త కష్టతరంగా ఉన్నదని తెలుస్తోందని, ఈక్రమంలో ఆటోడ్రైవర్ స్థాయినుంచి



అలుపెరుగకుండా కష్టపడి మొదటి దఫాలోపే ఐఆర్ఎస్ సాధించిన నేనావత్ బలరాం నాయక్ ఐఆర్ఎస్ సేవలు ప్రస్తుతం సంస్థకు అవసరమని గుర్తించారని వీశ్వసనీయంగా తెలుస్తోంది. అనే వివిధ కోణాల్లో కథనంను వార్త దినపత్రికలో గత నెల 22తేదీలో డైరెక్టర్ ఎన్.బలరాం పదవీకాలం పొడిగింపు.. అని ప్రముఖంగా ప్రచురించింది. అలాగే సంస్థ లక్ష్యం చేరుకోవాలంటే సీఎండీకి నమ్మిన బంటుగా ప్రస్తుత డైరెక్టర్ నేనావత్ బలరాం ఐఆర్ఎస్ (పి అండ్ పి, ఫైనాన్స్) పెరుగాయిస్తున్నా, ఈయన సేవలు అతి ముఖ్యమని, గమనించిన సంస్థ సీఎండీతో పాటు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రసుత్తం ఆయన డిప్యూటేషన్‌ను పొడిగింపు చేసినట్లు వీశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.

# 18 నుంచి జిల్లాలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం

మొదటి పేజీ తరువాయి...



ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ప్రజల కంటి సమస్యలు దూరం చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ నెల 18 నుంచి 100 రోజుల పాటు రెండో విడత కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని వయసులు కలిగిన 6 లక్షల 19 వేల 530 మందికి కంటి పరీక్షలు నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఆ దిశగా ఇప్పటికే 26 టీమ్‌లు క్షేత్ర స్థాయిలో శిభిరాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేశామని చెప్పారు. రెండు బఫర్ టీమ్‌లను ఏర్పాటు చేశామని కంటి వెలుగు శిభిరాలు నిర్వహించేందుకు ప్రత్యేకించిన టీమ్‌లు ప్రతి మండలంకు రెండు నుంచి మూడు వరకు వస్తాయని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు గ్రామాల్లోనే ఉండ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. కంటి వెలుగు శిభిరాల నిర్వహణకు ప్రతి గ్రామంలో ఇన్నా ఏర్పాట్లు లే అవుట్ ప్రకారం జరిగాయో లేదో సంబందిత అధికారులు చెక్ చేసుకోవాలన్నారు. శిబిరాల వద్ద తాగునీటి వసతి, టెంట్లు, షామియానాలు, కుర్చీలు, టేబుళ్లు ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రజలకు అసౌర్యం కలుగకుండ మూమెంట్ సరిగ్గా, వేగంగా జరిగేలా ఏర్పాట్లు ఉండేలా మున్సిపల్, పంచాయితీ అధికారులు పర్యవేక్షణ చేయలన్నారు. ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ దృష్టి లోపాలను సవరించేకునేందుకు వీలుగా శిభిరాలపై క్షేత్ర స్థాయిలో ప్రచారం చేయలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిర్ణీత గడువులోగా కంటి వెలుగు శిభిరాలను చేపట్టి విజయవంతం చేసేందుకు ప్రణాళిక బద్దంగా కృషి చేయాలని తెలిపారు. జిల్లా వైద్యాదికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు కంటి వెలుగు కార్యాచరణ, శిబిరాల లే అవుట్‌ను కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆర్‌డిఓ పవన్‌కుమార్, కంటి వెలుగు ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీరాములు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ప్రజావాణి పిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి:** ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంతో పాటు వివిద ప్రాంతాల నుంచి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన పిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయలన్నారు. ప్రజావాణిలో 26 పిర్యాదులు వచ్చాయి.

# అపరేషన్ స్మైల్ ప్రొగ్రామ్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్బంగా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ మాట్లాడుతూ... అపరేషన్ స్మైల్‌లో భాగంగా తప్పిపోయిన పిల్లలను, బాల కార్మికులను, బిక్షాటన చేసే చిన్నారులను గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించాలని తెలిపారు. విద్యా, కార్మిక, ఆరోగ్య, పోలీస్ శాఖల సమన్వయంతో పని చేసి అపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పని ప్రదేశాల్లో గుర్తించిన ఆరెళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడిలో చేర్పించాలని తెలిపారు. ఆరు సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సున్న వారికి పాఠశాలల్లో, సంక్షేమ హస్టల్‌లో ఆడ్మిషన్ ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను అదేశించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో అపరేషన్ స్మైల్ బుక్‌లెట్‌ను జిల్లా పరిషత్ చైర్మన్, చొప్పదండి ఎమ్మెల్యే, జెడ్పి సిఈవోలతో కలిసి కలెక్టర్ అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, జెడ్పి సిఈవో ప్రియాంక, చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యురాలు శోభారాణి, సంక్షేమ అధికారి సబిత, డిసిపివో శాంత, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మీ పాల్గొన్నారు.



## ఈ నెల 12న మానుకోటకు
# రాష్ట్ర ముఖ్యమంత్రి రాక
### ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి

**మహబూబాబాద్, ప్రభాతవార్త:**

నూతనంగా ఏర్పాటుచేసుకున్న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టర్ కార్యాలయంతో పాటు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు ఈ నెల 12న మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్నట్లు రాష్ట్ర గ్రామీణ, పంచాయితీ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్‌లు సోమవారం జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టర్ కార్యాలయాన్ని, పార్టీ కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ నిర్మాణ పనులు బాగున్నాయని, అధికారులను అభినందిస్తూ రహదారి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ నెల 12న ఉదయం 10 గంటలకు సిఎం కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరుగుతుందని, అలాగే 11 గంటలకు జిల్లా నూతన కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని అనంతరం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ప్రతినిధుల సమక్షంలో పాల్గొని ప్రసంగిస్తారన్నారు. అధికారులు సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. శశాంక, జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు, ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్, జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, కమీషనర్ ప్రసన్నరాణి, శిక్షణా కలెక్టర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి
# అధికారులు కృషి చేయాలి
### జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

**ములుగు, జనవరి 9, ప్రభాతవార్త :**

ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వై.వి గణేష్, డిఆర్వో కూతాటి రమాదేవి తో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో (38) దరఖాస్తులన స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించిన ప్రలజు సమస్యలతో జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వస్తారని తెలిపారు. బాధితులు ఇచ్చే ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మన ఊరు మన బడి మొదటి విడత కార్యక్రమంలో ఎంపికైన పాఠశాలల్లో మిగిలి ఉన్న పెయింటింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు అందరూ స్కాలర్‌షిప్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వంద శాతం అప్లై చేసుకొని స్కాలర్‌షిప్ పొందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జనవరి 18 నుండి ప్రారంభించనున న్ రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయుటకు ప్రణాళిక రూపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రసూన రాణి, డిఆర్‌డిఓ నాగ పద్మజ, డిటిడిఓ దేశరాం, డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎం. ప్రకాశ్, బీసీ డెవలప్‌మెంట్ అధికారి లక్ష్మణ్, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్, ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి పి. భాగ్యలక్ష్మీ, ఎస్సీ కార్పోరేషన్ అధికారి తుల రవి, డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై అధికారి టి. అరవింద్ రెడ్డి డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ అధికారి కె. బాబురావు, డిస్ట్రిక్ట్ యూత్ స్పోర్ట్స్ అధికారి వెంకట రమణాచారి, డిఐఏఓ వెంకటేశ్వర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు
# సమయాభావం పాటించి హాజరుకావాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రజావాణికి ప్రతీశాఖ జిల్లా అధికారి తప్పనిసరిగా సమయాభావం పాటించి హాజరుకావాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారుల సమక్షంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి ప్రజావాణి నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూశాఖ 42, డీఆర్‌డీవో 4, ఇరిగేషన్2, డీపీవో 4, మొత్తంకలిపి 66దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం శాఖల వారీగా గతంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తు వివరాలు అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని వారికి సమాధానాలు పంపాలన్నారు. ప్రజావాణికి ప్రతీశాఖ జిల్లా అధికారి తప్పనిసరిగా సమయాభావం పాటించి హాజరుకావాలని అధికారులకు సూచించారు.

# సింగరేణి బొగ్గు బ్లాక్‌ల వేలం ఆపే వరకు పోరాటం ఆగదు

**- రామగుండం ఎమ్మెల్యే**

**కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్రంలోని మోదీ సర్కారు సింగరేణి బొగ్గు బ్లాక్‌ల వేలం ఆపే వరకు పోరాటం ఆగదని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గని వద్ద ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బాయి బాట కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు ఆయువు పట్టు లాంటి సింగరేణిని ప్రైవేటీకరణ చేసి, రాష్ట్రాన్ని దెబ్బ తీసేందుకు కేంద్రంలోని మోదీ సర్కారు కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. సింగరేణి జోలికి



వస్తే నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజానీకం అసలే ఊరుకోరని హెచ్చరించారు. బొగ్గు బ్లాక్ల వేలానికి వస్తే బొంద పెడుతామని హెచ్చరించారు. ప్రధాని స్థాయిలో ఉండి నరేంద్ర మోడీ అబద్దాలు మాట్లాడారని అన్నారు. బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణ వల్ల సింగరేణి సంస్థ అస్తిత్వం కోల్పోతుందని, తద్వారా సంస్థ కార్మికుల భవిష్యత్ ప్రశ్నార్థం అవుతుందని అన్నారు. మోదీ కుట్రలను సింగరేణిలో సాగ నివ్వమని, కార్మికులతో కలిసి ఎంతటి పోరాటాలు చేసేందుకైనా తాము సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, తెలంగాణ వికాస సమితి ఉపాధ్యక్షులు మల్లవజ్జుల విజయా నంద్, టిబిజికెఎస్ నాయకులు గండ్ర దామో దర్ రావు, కనకం శ్యాంసన్, జాహిద్ పాషా, యాదవ్ రెడ్డి, నాయిని మల్లేష్, దూత శేషగిరి, గుండు శ్రావణ్, శంకర్, వద్దెపల్లి శంకర్, రాజేశం, దాసరి నర్సయ్య తదితరులున్నారు.

## మహిళ సంఘం సీఏను విధుల నుంచి తొలగింపు

కోనరావుపేట,ప్రభావార్త

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన మహిళ సంఘం సీఏ ఆలువాల కవితను విధుల నుంచి తొలగిస్తున్నట్లు ఐకేపీ ఏపీఎం దేవరాజు తెలిపారు.సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గ్రామానికి చెందిన సంఘవి గ్రామ సమైక్య సీఏగా విధులు నిర్వహిస్తున్న కవిత సంఘం నిధులు,స్త్రీ నిధి నిధులు సొంతానికి వాడుకున్నట్లు స్థానికులు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి ఫిర్యాదు చేశారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టగా సంఘం నిధులు రూ. 3 లక్షల 18 వేలు సొంతానికి వాడుకున్నట్లు తేలిందన్నారు.విచారణ నివేదిక జిల్లా కలెక్టర్, డీఆర్‌డీఏ పీడీ గౌతంరెడ్డికి అందజేయడంతో ఆలువాల పద్మను విధుల నుంచి తొలగిస్తూ, నూతన సీఏను వెంటనే నియమించాలనీ ఆదేశాలను జారీ చేసినట్లు దేవరాజు తెలిపారు.

## ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :



స్థానిక మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ పోటీలలో విద్యార్థిని, మహిళలు, ఉపాధ్యాయినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కమలాకర్ తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు మున్సిపల్ చైర్మన్ సునిల్‌రావు సతీమణి అపర్ణ, కరీంనగర్ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణిలు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనుకర్‌రావు, వినోదరావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కమలాకర్, ప్రశాంత్, కవిత, ఎవోడి తిరుపతిరావు, సమన్వయకర్తలు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముత్తారం తహశీల్దార్‌గా కె.వరంధన్ బాధ్యతల స్వీకరణ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం నూతన తహశీల్దార్‌గా కె.వరంధన్ సోమవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ తహ శీల్దార్‌గా పని చేసిన ఆర్.పద్మావతి పెద్దపల్లి కలెక్టరేట్‌కు బదిలీ కాగా, పాలకుర్తి తహశీల్దార్‌గా కొనసాగుతున్న కె.వరంధన్‌ను ముత్తారంకు బదిలీ చేశారు. ఈ మేరకు ఆయన తహశీల్దార్‌గా పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్‌ఐలు రాజిరెడ్డి, శ్రీధర్, సీనియర్ సహాయకులు రాంబాబు, జూనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్, విఆర్ఎల మండల అధ్యక్షుడు శివ కుమార్, కార్యదర్శి రాజు, మండలంలోని విఆర్ఎలు నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.వరంధన్‌కు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్తగూడెం రీజియన్ ఇన్‌ఛార్జిగా కాజీపేట క్రిష్ణ

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్తగూడెం రీజియన్ ఇన్‌ఛార్జిగా మణుగూర్‌కు చెందిన కాజీపేట క్రిష్ణ నియమి తులయ్యారు. గోదావరిఖనిలో జరిగిన కేంద్ర కార్యనిర్వహణ కమిటీలో ఈయనను నియమించినట్లు అసోసియేషన్ కేంద్ర కార్య నిర్వహణ కమిటీ కన్వీనర్ దుర్గాప్రసాద్ వెల్లడించారు. కొత్తగూడెం, మణుగూర్, ఇల్లందు ఏరియాల ఇన్‌ఛార్జిగా, అదేవిధంగా మూడు ఏరియాల్లోని బ్రాంచీల నిర్వహణతోపాటు కమిటీ పర్యవేక్షణ బాధ్యుడిగా కాజీపేట క్రిష్ణ కొనసాగుతారని దుర్గాప్రసాద్ తెలిపారు.

## వివేకానంద విద్యానికేతన్‌లో ముందస్తు సంక్రాంతి సంబురాలు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :



స్థానిక భగత్‌నగర్‌లోని వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు రంగు రంగుల రంగవల్లులు, గొబ్బెమ్మలు, భోగిమంటలు, వేషాధారణలు, నృత్యాలతో, హరిదాసుల వేషాధారణలతో ముందస్తు సంబరాలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ సొగాని కొమురయ్య, ప్రిన్సిపాల్ మిథున్ జెమిస్ట్రి, ఎవో సంపత్, వైస్ ప్రిన్సిపల్ సాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గ్రంథాలయ డైరెక్టర్

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు లద్దు సోమవారం మంచి ర్యాలలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు లద్దు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## పాఠశాలకు వైట్ బోర్డులు విరాళం

**-దాతను సన్మానించిన ఉపాధ్యాయులు**

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు నాలుగు వైట్ బోర్డులను విరాళంగా అందజేశారని సర్పంచ్ యమునా తెలిపారు.సోమవారం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు జంగిల్ లక్ష్మన్ పాఠశాలలో విద్యార్థులకు విద్యబోధన సక్రమంగా సాగేందుకు రూ.10 వేల విలువగల వైట్ అండ్ గ్రీన్ నాలుగు బోర్డులను అందజేసినట్లు ఆమె తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు అసరమైనా తరగతి గదులు లేకపోవడంతో, విద్యార్థులు ఆరుబయట కూర్చొని విద్యను అభ్యసిస్తున్నారు. దీంతో విద్యార్థులు అవస్థలను చూసిన మాజీ విద్యాకమిటీ మాజీ చైర్మన్ వీరబోయిని తిరుపతి యాదవ్ బోర్డులను అందజేయాలనీ లక్ష్మన్ దృష్టికి తీసుకపోవడంతో బోర్డులను పాఠశాలకు విరాళంగా అందజేసినట్లు ఆమె పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం మరింతా మంది దాతలు ముందుకు రావాలని సర్పంచ్ యమునా కోరారు. అనంతరం దాత లక్ష్మన్‌కు, తిరుపతియాదవ్‌లను ఉపాధ్యాయులు,స్థానికులు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల మహేష్, బుర్ర పవన్, ఉపాధ్యాయులు శ్రీపతి శ్రీనివాస్, జిందం అశోక్, ఆస్మాబేగం, దివాకర్,షేక్‌బాబు,రమాదేవి,కమల్‌నయన్‌లు ఉన్నారు.

## హాస్టల్ వార్డెన్ గ్రేడ్ 2 పరీక్షల కోసం ఉచిత శిక్షణ పొందేందుకు పేర్లు నమోదు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

హాస్టల్ వార్డెన్ గ్రేడ్ 2 పరీక్షల కోసం ఉచిత శిక్షణ పొందేందుకు అర్హత గల నిరుద్యోగ అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా బిసి అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి నేడోక ఒక్రకటనలో తెలిపారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం కరీంనగర్ ఆధ్వర్యంలో అర్హత నిరుద్యోగ అభ్యర్థులకు హాస్టల్ వార్డెన్ గ్రేడ్ 2 పరీక్షకు ఉచిత శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన నిరుద్యోగులు నేటి నుంచి ఈ నెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 0828-2268686లో బిసి స్టడీ సర్కిల్ కరీంనగర్ ఆఫీసు సమయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

## కమాన్‌పూర్ డిప్యూటీ తహాశీల్దార్‌గా శ్రీనివాస్

**- బదిలీ అయిన డిప్యూటీ తహాశీల్దార్ విజయ్‌కు సన్మానం**

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ డిప్యూటీ తహశీల్దార్‌గా శ్రీనివాస్ నియమితులయ్యారు. ఇక్కడ డిప్యూటీ తహశీల్దార్‌గా పని చేసిన విజయ్ అంతర్గాం మండలానికి బదిలీ అయ్యారు. పెద్దపల్లి ఆర్డీఓ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్.శ్రీనివాస్ కమాన్‌పూర్‌కు బదిలీ కాగా ఆయన సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ అంతర్గాం మండలానికి బదిలీ అయిన విజయ్‌ను తహశీల్దార్ దత్తు ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



రామడుగు ప్రభాతవార్త:

తెలంగాణ ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని చొప్పదండిఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గుండి గోపాల్‌రావుపేట, తిరుమలాపూర్ గ్రామాల్లో ఇరువై లక్షల రూపాయలతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ భవనాల నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గుండి గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ కోసం, భవనాల నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గుండి గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ కోసం 8 గుంటల తమ భూమిని విరాళంగా అందజేసిన దాతలు రాచూరి రత్నయ్య, డాక్టర్ శ్యాంసుందర్, డాక్టర్ విశ్వనాథం, సుధాకర్, నాగమణి, ఆంజనేయులు, ప్రవీణ్ గట్టయ్యలను ఎమ్మెల్యే రవిశంకర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చొప్పదండి నియోజక వర్గానికి మొత్తం 10 కోట్ల 20 లక్షల నిధులతో 51 హెల్త్ సబ్ సెంటర్‌లు దవాఖానాలు మంజూరు అయ్యాయని ఒకొక్క హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి 20 లక్షల రూపాయల ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే ప్రజలు అక్కడ వైద్యం సరిగా అందదని భయపడేవారని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పోరేట్‌కు దీటుగా వైద్య సేవలు అందుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న అనేక నిర్ణయాలతో ప్రభుత్వ ఆసుపత్రులు అభివృద్ధి చెందుతున్నాయని ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజలకు వైద్య సేవలు పొందేందుకు జిల్లా కేంద్రాల్లో డయగ్నోస్టిక్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గుండి మానస, ప్రవీణ్ ఎంపిటిసి సభ్యుడుమద్ది శ్యాంసుందర్, కర్ర సత్యప్రసన్న, ఎడవెల్లి నరేందర్ రెడ్డి, ఎడవల్లి పాపిరెడ్డి, ఒక్కశెట్టి నర్సయ్య, మోడి రవీందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## ప్రగతి హైస్కూల్‌లో ముగ్గుల పోటీలు

రామడుగు ప్రభాతవార్త:



సంక్రాంతి సంబరాల్లో బాగంగా మండలంలోని గోపాల్‌రావుపేట శ్రీ ప్రగతి హైస్కూల్‌లో సోమవారం విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటి బహుమతి ఆశలత, రెండవ బహుమతి వీణ, మూడవ బహుమతిసుశీల గెలుచుకోగా న్యాయనిర్ణేతలుగా జిల్లా పరిషత్ హైస్కూల్ టీచర్స్ హరిప్రియ, శ్రీదేవి పాల్గోని విజేతలను ఎంపిక చేశారు. అనంతరం ముగ్గుల పోటీలో ప్రతిభ కనబర్చిన మహిళలకు నగదు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాధకృష్ణ, ప్రిన్సిపాల్ వెంకటనారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గోన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**- మృతుని కుటుంబానికి మున్సిపల్ చైర్ పర్సన్ పరామర్శ**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి బస్టాండ్ వద్ద రాజీవ్ రహాదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గంట నర్సయ్య మృతి చెందాడు. ఈ మేరకు అతని భౌతిక కాయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి సందర్శించి నివాళి అర్పించారు. మృతుని కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నాయకులు లైశెట్టి బిక్షపతి, శ్రీధర్, మున్సిపల్ జిఎం శివ ప్రసాద్ తదితరులున్నారు.

## ఘనంగా కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుని జన్మదిన వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం పోత్కపల్లిలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షులు జూలపల్లి మండల అబ్బాపూర్ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు దండె వెంకన్న పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేసీఆర్ సేవాదళం మండల అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌస్, మామిడాల మురళి, కుమార్, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. తుమ్మ మధుకర్, రావికంటి మధుకర్, ఆడెపు గౌరీ శంకర్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్‌లో 65లక్షల రూపాయలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణానికి కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు అధ్యక్షతన భూమి పూజ కార్యక్రమం సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, నగర పాలక సంస్థ కమీషనర్ బి.సుమన్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎఈ జమీల్, వర్క్ కాంట్రాక్టర్లు ప్రతాప్ రెడ్డి, కృపాకర్, ర తిరుపతి, గంగరాజు, రవి, 25వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి మహేందర్, రంగు రాయమల్లు, అన్నారపు సంపత్ రెడ్డి, బర్ల రవి, గుడికందుల సుదర్శన్, బొమ్మ స్వామి, చిన్నయ్య, సుశీల, సుజాత, తబుస్సు, వనజ, లక్ష్మి రాజయ్య, లక్ష్మినారాయణ, రాజు, జక్కుల శ్రీనివాస్ తదితరులున్నారు.

## పేదల గుండెల్లో కొలువైన దైవం సిఎం కెసిఆర్

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



అనేక సంక్షేమ పథకాలను చేపడుతూ పేదల గుండెల్లో కొలువైన దైవం సిఎం కెసిఆర్ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం మండల పరిధిలో 129 మంది లబ్ధిదారులకు మంజూరైన 1,16,14,964 రూపాయల విలువజేసే కల్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు కాగా, గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చందర్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మరేతర రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను సిఎం కెసిఆర్ తెలంగాణలో అమలు పరుస్తున్నారని, ఇక్కడ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలవడం గర్వకారణమని అన్నారు. సంక్షేమంలో దేశంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణ నిలుస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్, ఎన్‌వి.రమణారెడ్డి, కల్వచర్ల క్రిష్ణవేణి భూమయ్య, కన్నూరి సతీష్ కుమార్, బొడ్డు రజిత రవీందర్, బాదె అంజలి, రాకం లత వేణు, కొమ్ము వేణుగోపాల్, శంకర్ నాయక్, దొంత శ్రీనివాస్, బాలరాజ్‌కుమార్, కో ఆప్షన్ సభ్యులు , నాయకులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పథకాల్లో యువత బాగస్వామ్యం కావాలి

**- ఎంపిపి చిలుక రవీందర్**

చొప్పదండి ప్రభాతవార్త:




ప్రభుత్వ పథకాల్లోయువత భాగస్వామ్యం కావాలని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. నవతరం యూత్ వేల్ఫేర్ అసోసియేషన్ ట్రైనింగ్ ఇన్ యూత్ లీడర్‌షిప్ అండ్ కమ్యూనిటి డెవలప్‌మెంట్ మూడు రోజుల సమావేశాలు ప్రారంభించారు. ఈ సందర్భంగారు వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని అన్నారు. యువత చెడు దారిన పడకుండా తమ స్వయం శక్తితో ఎదగాలని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని అన్నారు. స్వయం ఉపాధి శిక్షణ పొంది ఆర్థిక అభివృద్ధి పొందాలని న్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రు యువకేంద్ర జిల్లా కో ఆర్డినేటర్ వెంకట రాంబాబు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, బ్రాంచ్ పోస్టుమాస్టర్ ఒరుగంటి విష్ణువర్ధన్, తిప్పర్తిశ్రీనివాస్, యువజన సంఘాల నాయకులు అనుకారి సాయికృష్ణ, తాడూరి శివకృష్ణ, చల్ల అనూష్, ఏముండ్ల సంపత్, దాసరి సంతోష్, శ్రవణ్, మంచికట్ల మల్లేష్, ఏముండ్ల రాజు, కోమనవేని హరీష్, రాజు, లక్ష్మిపతి, కోటేష్, శ్రీకాంత్, పెద్ది సంపత్, వివిధ యువజన సంఘాల సభ్యులు పాల్గోన్నారు.

## ఓదెల డిటీగా బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్‌ను సన్మానించిన రేషన్ డీలర్లు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం డిప్యూటి తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న దిరాజ్ కుమార్ బదిలీపై కాల్వ శ్రీరాంపూర్ మండలంకు వెళ్ళారు. పెద్దపల్లి తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అనిల్ కుమార్ ఓదెల మండలం కు బదిలీపై ఈ సందర్భంగా తహశీల్దార్ కె. రమేష్, ఆర్ఐలు రాజేందర్, నర్సింగరావు, సిబ్బంది వారికి స్వాగతం పలికి వారిని స్వాగతం పలికారు. అనంతరం మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో వారికి స్వాగతం పలికి వారిని మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు మద్దెల నర్సయ్య, డీలర్లు నోముల ఇంద్రారెడ్డి, తిరుపతమ్మ, శ్రీనివాస్, లలిత, శ్రీనివాస్, బిక్కు నాయక్, రమేష్, రాజు, సదయ్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటి తహశీల్దార్ అనిల్ కుమార్‌ను సన్మానించిన మీసేవ నిర్వాహకులు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం డిప్యూటి తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న దిరాజ్ కుమార్ బదిలీపై వెళ్ళగా పెద్దపల్లి తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అనిల్ కుమార్ ఓదెల మండలంకు బదిలీపై వచ్చి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్‌కు ఓదెల మండలంలోని మీసేవ నిర్వాహకులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేందర్, తాటికొండ రామచంద్రం, మీసేవ నిర్వాహకులు బండారి రాజ్‌కుమార్, తుమ్మ మధుకర్, రావికంటి మధుకర్, ఆడెపు గౌరీ శంకర్ పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## సిలింగ్ భూమిని వడ్ల మార్కెట్‌కు కేటాయించండి

### - కలెక్టర్‌కు చిన్నఓదాల గ్రామస్థుల విజ్ఞప్తి

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని చిన్నఓదాల గ్రామ శివారులోని 1ఎకరం 35గుంటల సీలింగ్ భూమిని గ్రామ రైతులకు ఉపయోగపడే వడ్ల మార్కెట్ కు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని గ్రామసు_లు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. గ్రామ శివారులోని నెతులపల్లి చెరువు శిఖం 229 సర్వేనంబర్‌లోని 1.35ఎకరాల సిలింగ్ భూమి రెడ్లపేరుతో ఉందని దానిని రద్దు చేసి గ్రామ అవసరాలకోసం కేటాయించాలని వారు కోరారు.

## తపోవన్ హైస్కూల్‌ల్లో సంక్రాంతి సంబరాలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :




జగిత్యాల బైపాస్ రోడ్‌లోని తపోవన్ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో చిన్నారి బాలలు సాంప్రదాయ దుస్తులలో అందరినీ అలరించారు.చిన్నారి బాలలకు ఉపాధ్యాయులు,పోషకులు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు.తదుపరి కార్యక్రమంలో బాలికలు రంగవల్లుల పోటీలలో పాల్గొన్నారు.బాలురు పతంగులతో ఎంతో ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ రంగవల్లులకు,పతంగులకు కరస్పాండెంట్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నువ్వులు,బెల్లం,ప్రసాదాన్ని విద్యార్థులకు అందజేసి సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అనుమల్ల శ్యామ్,ప్రిన్సిపల్ శ్వేత,ఉపాధ్యాయులు శ్రావణి,స్రవంతి,రాజేష్,దుబ్బయ్య,విద్యార్థులు,పోషకులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాబిషేకం

చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోని సాంబయ్యపల్లి గ్రామానికి నూతన గ్రామ పంచాయితి భవన నిర్మాణానికి ఇరువై లక్షల రూపాయల నిధులు కేటా యించిన ముఖ్య మంత్రి కెసిఆర్‌కు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు కృతజ్ఞతలుతెలిపారు. సాంబయ్యపల్లి గ్రామ సర్పంచ్ కొత్తపల్లి రామకృష్ణ ఆద్వర్యంలో పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు సిఎం కెసిఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చిత్రపటాలకు పాలాబిషేకం చేశారు. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సహకరంతో మండలంలోని అత్యధునిక హంగులతో నిర్మాణం పూర్తి చేస్తానని సర్పంచ్ తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కాల్వ రమ్యశ్రీ అనిల్‌కుమార్, గ్రామ వార్డు సభ్యులు కొత్తపల్లి రాజు, దేవేందర్, అశోక్, మల్లేశ్వర్‌రావు, సందవేని మౌనిక సతీష్, కొ ఆప్షన్ సభ్యులు కవిత, గ్రామ బిఆర్ఎస్ గ్రామ అద్యక్షులు మాచర్ల రవీందర్, నాయకులు ఉదారం వేణు, లింగంపల్లి దేవదాసు, దొంగల రాఘవరెడ్డి, కొత్తపల్లి కరుణాకర్, ఏనగందుల ఐలయ్య, మాచర్ల వీరమల్లేశం, కట్టెకోల నర్సయ్య, కట్టెకోల రాజు, మొదుంపల్లి నాంపెల్లి, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

# రుణాలతో మహిళలు ఆర్థిక ప్రగతి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



మహిళ సంఘాలకు ఇస్తున్న ఋణాలతో ఆర్థిక ప్రగతికి బాటలు వేయడం జరుగుతుందని ఎస్బీఐ ఎడిబి చీఫ్ మేనేజర్ కాశీరాం అన్నారు. సోమవారం జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయంలో విఓఏల సమీక్ష సమావేశం,సిబిఆర్‌యం సమావేశంలో ఆయన పాల్గొని బ్యాంక్‌లో ఇస్తున్న ఋణాలతో మహిళ సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ మంచి పురోగతి సాధిస్తున్నారని,మహిళ సంఘాల వారికి అర్హతను బట్టి లక్ష రూపాయల నుండి 20 లక్షల రూపాయల వరకు తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.జగిత్యాల అర్బన్ మండలం మార్చి కన్నా ముందుగానే బ్యాంక్ లింకేజిలో 100 శాతం ప్రగతి సాధించినందుకు సిబ్బందిని అభినందించడం జరిగింది. స్త్రీనిధి ఆర్ఎం ఆనంద్‌రావు మాట్లాడుతూ స్త్రీనిధి రుణాలు తీసుకున్న వారికి సంబంధించి క్రమ తప్పకుండా వాయిదాలు చెల్లించేలా చూడాలని,ప్రత్యేక రుణాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.సెర్ప్ డిపిఎం వెంకటేశం మాట్లాడుతూ పిఎంఎఫ్‌మి ద్వారా సబ్బిడీ రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఇట్టి రుణాలకు సంబంధించి 35 శాతం వరకు సబ్సిడీ లబిస్తుందని, ప్రతి మండలానికి 8 యూనిట్లను గుర్తించాలని అన్నారు.ఇంకా గ్రామాల్లో మిగిలిపోయిన లేదా ఇంకా సంఘాల్లో చేరకుండా ఉన్న మహిళలను గుర్తించి కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలని,అలాగే దివ్యాంగుల సంఘాలు ఏర్పాటు చేయాలని అన్నారు.ఇట్టి సమా వేశంలో ఎపియం వి.గంగాధర్,సిసిలు బి.రవీంధర్, పి.విద్యసాగర్, పి.గంగారాం, సిహెచ్.సంతోష్, సిబ్బంది. అన్ని గ్రామాల విఓఏలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన పెన్షనర్స్ నేతలు


జగిత్యాల,ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్‌ను తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో కలిసినట్లు ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తెలిపారు.సోమవారం హైదరాబాద్‌లో బిఆర్‌కె భవన్‌లో సోమేశ్‌కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి,పెన్షనర్స్ సమస్యలు వివరించినట్లు చెప్పారు.పెన్షనర్స్ వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంట్ బిల్లుల సకాలంలో రావడం లేదని విన్నవించగా వెంటనే స్పందించి సంబందించిన అధికారికి పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చేయాలని ఆదేశించారని,గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు,పెన్షనర్స్‌కు 010 కింద ట్రెజరీ ద్వారా వేతనాలు,పెన్షన్ డబ్బులు చెల్లించాలని,ప్రతి నెలా మొదటి తేదినే పెన్షనర్స్‌కు పెన్షన్ డబ్బులు అందేలా చూడాలని,తదితర సమస్యలు విన్నవించగా సానుకూలంగా స్పందించారని హరి అశోక్‌కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఈ నవనితరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ్‌కుమార్,గ్రంథాలయ పెన్షనర్స్ అధ్యక్షుడు కొక్కుల దేవేంధర్,జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేయాలని వినతి

ధర్మపురి, ప్రభాతవార్త :



ఉచితంగా పంపిణీ చేయ డానికి కేంద్ర ప్రభుత్వం బియ్యాన్ని సరఫరా చేసినప్పటికీ రేషన్ డీలర్లు పంపిణీ చేయడం లేదని రేషన్ బియ్యాన్ని వెంటనే ప్రజలకు పంపిణీ చేయాలని బిజెపి ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణశాఖ అధ్యక్షుడు బెజ్జారపు లవన్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం రేషన్ బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేయాలని భావించి రేషన్ డీలర్లకు సరఫరా చేసినప్పటికీ వారం రోజులు గడుస్తున్నా పంపిణీ చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తమవంతు వాటా బియ్యాన్ని ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని పేర్కొన్నారు. కొద్ది రోజుల్లో సంక్రాంతి పండుగ ఉన్నందున రేషన్ పంపిణీ కాకపోవడంతో చాలామంది పేదలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హిందువుల పండుగలను నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. అధికారులు రేషన్ షాపులు తెరిపించి ఉచిత రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నల్మాస్ వైకుంఠం, బండారి లక్ష్మణ్, కస్తూరి శరత్, బాకి రాజేష్, పోగుల గుండయ్య, పల్లెర్ల సురేందర్, కస్తూరి రాజన్న, నరెడ్ల శంకర్, శ్రీనివాస్, రాజేష్, సత్యం, శ్రవణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

### మైనార్టీ గురుకుల కళాశాల,పాఠశాలల్లో

## సీట్లకై ధరఖాస్తు చేసుకోండి

### ప్రిన్సిపల్ తుంగూరి సుచిత్ర

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల కళాశాల,పాఠశాలలో ఇంటర్,5వ తరగతుల్లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ఆసక్తి కలిగిన వారు ధరఖాస్తు చేసుకోవాలని ఆ గురుకుల ప్రిన్సిపల్ సుచిత్ర కోరారు.సోమవారం విడుదల చేసిన ప్రకటనలో 2023-24 సంవత్సరానికి ఇంటర్ బైపిసి,ఎంపిసిలో సీట్లు ఉన్నాయని మైనార్టీ బాలికలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.అలాగే 5వ తరగతిలోనూ కొత్త అడ్మిషన్లు జరగనున్నాయని ప్రిన్సిపల్ తెలిపారు.అలాగే 6,7,8 తరగతుల్లో మిగిలిపోయిన మైనార్టీ సీట్లు ఉన్నాయని వీటికై ఈనెల 15 నుంచి 30 వరకు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.సంబంధిత వెబ్‌సైట్ ద్వారా కానీ,నేరుగా మైనార్టీ గురుకుల పాఠశాలలో ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ తుంగూరి సుచిత్ర కోరారు.

## రైతులు ఆయిల్ ఫామ్‌తో లాభాలు గడించాలి

### - రైతుబంధు పథకం రైతుల రంది తీర్చింది

### - చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:



రైతులు ఆయిల్ ఫామ్ సాగుచేసి లాభాలను గడించాలని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని చాకుంట గ్రామంలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులుగుడిపాటి వెంకటరమణారెడ్డి, మల్లారెడ్డి ఇద్దరిని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సన్మానించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగు చేసి లాభాలు గడించాలని అన్నారు. రైతుబంధు పథకంతో రైతులకు రంది తీరిందని అన్నారు. ఆయిల్‌ఫామ్ సాగు చేసే రైతులకు తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహం ఇస్తుందని, తెలంగాణలో పండగలా వ్యవసాయం చేయాలని అన్నారు. అయిల్‌ఫామ్ సాగు రైతులకు సబ్సిడి రూపంలో మొక్కలు అందజేయడం జరుగుతుందని సబ్సిడి డ్రిప్పు అందజేయడం జరుగుతుందని అన్నారు. పంట మొదలయ్యే నాలుగు సంవత్సరాల వరకు రైతులకు ఆర్థిక ప్రోత్సాహం అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతుబంధు పథకం రాకముందు రైతులు పెట్టుబడి కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉండేదని అన్నారు. ఏడు సంవత్సరాల క్రితం తాగడానికి నీళ్ల, కరెంటు లేని పరిస్థితని, ముఖ్యమంత్రి కెసిఆర్ చారిత్రాత్మక నిర్ణయం ద్వారా రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబందు సహాయం, కాళేశ్వరం ద్వారా సస్యశ్యామలం అయిందని అన్నారు. రైతుబీమా ద్వారా రైతు ఏ కారణం చేతనైనా చనిపోతే ఐదు లక్షల బీమా అందజేయడం జరుగుతుందనిఅన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గోన్నారు.

# మెటుపల్లి వార్త

## జిఎం కమిటీ సభ్యులను సన్మానించిన తెలంగాణ గౌడ సంఘం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 ఏరియా జిఎం కమిటీ సభ్యులగా ఇటీవల ఎన్నికైన మండ రమేష్ గౌడ్, జనగామ శ్రీనివాస్ గౌడ్‌లను తెలంగాణ గౌడ సంఘం



నాయకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం రాత్రి గోదావరిఖని చౌరస్తాలోని లకీ 7 కార్ కన్సల్టెన్సీ ఆఫీస్‌లో తెలంగాణ గౌడ సంఘం రామగుండం కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి వారిని ఘనంగా సత్కరించారు. మండ రమేష్ గౌడ్, జనగామ శ్రీనివాస్ గౌడ్‌లు భవిష్యత్‌లో మరిన్ని పదవులు చేపట్టాలని గౌడ సంఘం నాయకులు ఆకాంక్షించారు. తెలంగాణ గౌడ సంఘం కార్పొరేషన్ అధ్యక్షులు గడ్డం శా ్యంకుమార్ గౌడ్ అధ్యఒతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోట రవి గౌడ్, సిటీ కేబుల్ ఎండి.బాలసాని స్వామి గౌడ్, కార్పొరేషన్ కో ఆప్సన్ సభ్యులు వంగ శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పల్లెర్ల రమేష్, పొన్నం విజయ్, గున్నాల శ్రీధర్, బండారి రవి, బెందే నాగభూషణం, భూసారపు సంతోష్, గడ్డం రాజు, బుర్ర దేవేందర్, భరత్, వంశీ, మహేష్, సురేష్, చరణ్, మధు, శ్రీనివాస్, రవి తదితరులున్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన రగారపు రమేష్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే మృతుడు రమేష్ మద్యానికి బానిస కాగా అతని తల్లిదండ్రులు మందలించి మద్యాన్ని మాన్వేయాలని అనగా మృతుడు మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని స్థానిక ఎస్సై రాజవర్ధన్ తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఫోటో గ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సాయం

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యు డు మొకట్రావుపేట గ్రామానికి చెందిన దవుల తిరుపతి కూతురు నిహారిక కొన్ని రోజుల నుండి అనా రోగ్యం బారినపడింది. విష యం తెలుసుకున్న అసోసియేషన్ సభ్యులు చిన్నారి చికిత్స కోసం రూ.15,116/- లను సోమవారం ఆ కుటుంబానికి అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా తిరుపతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బండారి సహదేవ్,అధ్యక్షుడు బద్దపురి భూపతి,ప్రధాన కార్యదర్శి బద్దపురి సత్యం, సభ్యులు రాజేష్,అజయ్, రవి,రాజేంధర్, రాము,హరీష్, సీతారాములు, సాగర్,రంజిత్ పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల మంజూరు చేశామన్నది ఉత్తమాటలేనా...

ముస్తాబాద్, ప్రభాతవార్త :



ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటీఆర్ ఎన్నికల సందర్భంలో ముస్తాబాద్ మండల కేంద్రానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయకపోవడం నిజంగా సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఎన్నోసార్లు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు చేసి మంత్రి కాన్వాయ్‌ని అడ్డుకొంటే ఆ సందర్భంలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్ మాట్లాడుతూ ఈ గొట్టం గాల్లో ఆ గొట్టం గాళ్లకో భయపడి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఇవ్వడం లేదని కేవలం మా తమ్ముళ్ళ గురించి కాలేజీ మంజూరు చేస్తున్నామని మాట ఇచ్చిన మంత్రి ఈ అకాడమిక్ ఇయర్ మధ్యలోకి వచ్చినా కూడా ఇంతవరకు ఎలాంటి చర్యలు లేవు. కళాశాల ఊసే లేదు హామీ ఇచ్చి సుమారు ఎనిమిది నెలలు గడుస్తున్నా అతీ గతీ లేదు ఇప్పటికైనా కళ్ళు తెరచి హామీ ఇచ్చిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ తరపున విద్యార్థుల పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల మీరు మండల కేంద్రానికి వస్తే విద్యార్థులు చెప్పులు, చీపుర్లతో స్వాగతం పలుకుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్‌గౌడ్, దుబ్బాక రాజు, పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, సీనియర నాయకులు ముద్దం రాజు, మాజీ సర్పంచ్ ఒరగంటి తిరుపతి, దీటి నర్సింలు, ఆగుల్ల రాజేశం, యాగండ్ల మల్లేష్, ఉచ్చిడి బాల్‌రెడ్డి, మామిండ్ల ఆంజ నేయులు, బుగ్గ రమేష్, ఆరుట్ల మహేష్‌రెడ్డి, వార్డు సభ్యులు సారుగు వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు రంజాని నరేష్, తాళ్ల విజయ్‌రెడ్డి, గన్నే భాను, ప్రవీణ్, సద్ది మధు, తదితరులు పాల్గొన్నారు.

## వేతన ఒప్పందాల విషయంలో అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదు

### - సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల

గోదావరిఖని, ప్రభాతవార్త.



వేతన ఒప్పందాల విషయంలో అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5లోని ఏరియా వర్క్‌షాప్‌లో యూనియన్ నాయకులు ఎస్‌కె.గౌస్, నంది నారాయణ అధ్యక్షతన సోమవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. 11వ వేతన ఒప్పందంపై దుష్ప్రచారాలు చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు. 19శాతం వేతన పెరుగుదలతో 11వ వేతన ఒప్పందాన్ని సాధించడం కార్మికుల విజయంగా అభివర్ణించారు. బాయి బాట పేరుతో సింగరేణి కార్మికులను రామగుండం ఎమ్మెల్యే మభ్య పెడుతున్నారని, అంతేగానీ కార్మిక కుటుంబాల గత కొంత కాలంగా ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను మాత్రం పరిష్కరించడం లేదని అన్నారు. కేంద్రంలోని మోడీ సర్కారు సింగరేణి బొగ్గు బ్లాక్‌లను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ అన్ని ట్రేడ్ యూనియన్లు, పార్టీలతో, ప్రజలతో కలిసి కేంద్రంపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, అప్పుడే కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టగలమని అన్నారు. సమావేశంలో నాయకులు మెండే శ్రీనివాస్, ఆసరి మహేష్, ఆరెపల్లి రాజమౌళి, ఎస్‌కె.గౌస్, నంది నారాయణ, మల్యాల శ్యామల, ఇప్పల్లపల్లి సతీష్ కుమార్, బి.ప్రవీణ్, బి.ఓదెలు, సిహెచ్.లక్ష్మణ్, నాగిరెడ్డి, సంతోష్, కుమార్, కార్మికులున్నారు.

## మదర్ థెరిస్సాలో క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఆన్ క్యాంపస్ ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. చివరి సంవత్సరం విద్యార్థులు సుమారు 150కి పైగా పాల్గొన్నారు. పూణెకు చెందిన అలోహా టెక్నాలజీ ఆధ్వర్యంలో నియామకాలు చేపట్టారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ అలోహ టెక్నాలజీ తమ కళాశాల విద్యార్థులను వారి కంపెనీలో ఉద్యోగ నియామకాలు ఎంపిక చేసుకునేందుకు ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నవత, కళాశాల ప్లేస్మెంట్ అధికారి కె.వెంకటేశ్వర్లు అలోహా కంపెనీ హెచ్ఆర్ జోయల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల ఎవో కె.నరేష్ కుమార్, అకౌంట్స్ అధికారి పి.పవన్ కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులున్నారు.

## పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీపీ

ఎలిగేడు,ప్రభాతవార్త :



ప్రోగ్రెసివ్ రికార్డునైజ్డ్ టీచర్ ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ 2023 క్యాలెండర్ డైరీ ని సోమవారం జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఆర్టి ఉపాధ్యాయులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాలరావు,తహసీల్దార్ జయశ్రీ,ఎంఈవో కవిత,ధూళికట్ట సింగిల్విండో చైర్మన్ వేణుగోపాలరావు,టిఆర్టియు టిఎస్ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి,ప్రధాన కార్యదర్శి చిల్ల నరేష్,జిల్లా కార్యదర్శి ముత్యంరావు లతో పాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థి కోరిక తీర్చిన కోల కృష్ణాగౌడ్

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలంలోని పోతుగల్ గ్రామానికి చెందిన కొప్పు శంకరయ్య లక్ష్మి మనుమరాల్లు నవ్య, నందినిలు తమకు పాఠశాలకు కాలినడకన వెళ్లడానికి ఇబ్బంది అవుతుందని సెస్ ఎలక్షన్ల సందర్భంగా ప్రచారానికి వెళ్లిన కోల కృష్ణగౌడ్‌కు తమ బాధ తెలుపగా స్పందించిన కోల కృష్ణగౌడ్ తన పుట్టినరోజు సందర్భంగా వారికి సైకిల్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కోల కృష్ణగౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వారికి సైకిల్ అందించి ఇచ్చిన హామీ నిలుపుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి రాజీనామా

పాలకుర్తి, ప్రభాతవార్త.

కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మడిపల్లి రాజమౌళి తన ప్రధాన కార్యదర్శి పదవీకి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన లేబర్ కమీషనర్‌తోపాటు కేశోరాం యాజమాన్యానికి తన రాజీనామా పత్రాలను అందజేశారు. గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన ఎన్నికల్లో యూనియన్ ప్రధాన కార్యదర్శిగా మడిపల్లి రాజమౌళి గెలుపొందడం జరిగింది. యూనియన్ కాలపరిమితి సోమవారంతో ముగుస్తుండటంతో రాజమౌళి ఆ తేదీని అనుసరించి తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. మడిపల్లి రాజమౌళి రాజీనామా చేయడంతో కేశోరాంలో ఇక గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు త్వరలో జరుగనున్నాయి.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు షిర్కే క్వార్టర్లు కేటాయించాలి

### - ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త**

సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తువారికి ఖాళీగా ఉన్న శ్రీలంక షిర్కే క్వార్టర్లను అద్దెప్రాతిపదికన కేటాయించాలని సింగరేణి సిఎండికి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సోమవారం లేఖ రాసారు. సింగరేణిలో ఎన్నో సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్న కార్మికులకు ఇంటి అద్దె రూపంలో వారికి ఆర్థికంగా భారం పడుతుందని సింగరేణి కార్మికులకు కేటాయించిన తరువాత మిగిలిన శ్రీలంక షిర్కేక్వార్టలను నామమాత్రపు అద్దె ప్రాతిపదికన వారికి కేటాయించేవిధంగా చూడాలని ఆయన అన్నారు. సింగరేణి సంస్థలో ఎనో సంవత్సరాలుగా ఆఫ్ లోడింగ్ కంపెనీలు, సివిల్ కాంట్రా క్లర్లు, వాటర్ సప్లై, సానిటరి డ్రైవర్లు అనేక విభా గాల్లో దాదాపు 1000 మంది కాంట్రాక్టు కార్మికులు ఆర్జీ 2 ఏరియా పరిధిలో పనిచ ేస్తున్నారని ఆయన పేర్కొ న్నారు. స్వంత ఇల్లు లేని కాంట్రాక్టు కార్మికులు సింగరేణి క్వార్టర్లలో ఉంటున్నారని వీరికి యాజ మాన్యం నీటి సరఫరా విద్యుత్ సరఫరా నిలిపివేయటంతో వారు అనేక ఇబ్బందులు పడు తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం వెంకట్రా వుపల్లి ఆర్జీ3కి చెందిన శ్రీలంక షిర్టే క్వార్టర్లలో 1000 కా ్వర్టర్లు ఖాళీగా ఉన్నాయని వీటి అద్దె ప్రాతిపదికన కాంట్రాక్టు కార్మికులకు కేటా యించాలని ఆయన కోరారు. అప్పటి వరకు సింగరేణి క్వార్టర్లలో ఉంటున్న వారికి తొలగించిన నీటి కనెక్షన్‌ను, విద్యుత్ కనెక్షను పునరు ద్ధరించాలని ఆయన సిఎండిని కోరారు.



## జాతీయ కరాటే టోర్నమెంట్‌లో మంథనికి బంగారు పతకాలు

**మంథని రూరల్ - ప్రభాతవార్త**

జాతీయ కరాటే టోర ్నమెంటులో మంథనికి చెందిన జపాన్ సిటోరియా కరాటే అకాడమి విద్యార్థులు అత్యంత ప్రతిభ కనభర్చి బంగారు



పతకాలు సాధించారని కోచ్ కావేటి సమ్మయ్య తెలిపారు. ఈనెల 8న హన్మకొండలోని కాకతీయ యూనివర్శిటీలో నిర్వహించిన ఈ కరాటే పోటీల్లో కటా విభాగంలో ఎం.మణిదీప్, కుమిత విభాగంలో కె.అశ్వినిబాబు బంగారు పతకం అందుకున్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఓపెన్ కుమితి గర్ల్ ్స విభాగంలో ఎం.హాసిని గ్రాండ్ చాంపియన్ షిప్ కైవసం చేసుకుందని ఈ పోటీల్లో మొత్తం 7గురు పాల్గొనగా రెండు బంగారు పతకాలు ఒక గ్రాండ్ చాంపియన్ షిప్ సాదించారని ఆయన తెలిపారు.విజేతలను జపాన్ సిటోరియా రాష్ట్ర అధ్యక్షుడు పి. పాపయ్య, సీనియర్ కరాటే మాస్టర్లు మాడ సంపత్, వి. రవి అభినందించారు.

## మృతుని కుటుంబానికి బల్మూరి పరామర్శ

**హుజూరాబాద్ రూరల్, ప్రభాతవార్త :**



మండలంలోని చెల్పూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన కొమురారెడ్డి కుటుంబ సభ్యులను సోమవారం ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బల్మూరి వెంకట్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ సీనియర్ నాయకులు సమ్మెట సంపత్ కుమార్, తరుణ్, అరవింద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్‌గా అల్లెంకి అచ్చయ్య

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్‌గా అల్లెంకి అచ్చయ్య నియమి తులయ్యారు. వాస్లవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 107వ క్యాబినేట్ స్వీకారోత్సవం మంచిర్యాలలోని ఎస్‌విఎస్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా గవర్నర్ కొండ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇరుకుల్ల రామక్రిష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కో ఆర్డినేటర్‌గా అల్లెంకి లచ్చయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు జిల్లా అడిషనల్ ట్రెజరర్‌గా కోటగిరి శ్రీనివాస రావు, గందె శ్రీ వీరేశం, రీజనల్ సెక్రటరీగా బొల్లం అనిల్ ఉమార్, వాసవి క్లబ్ గోదావరిఖని కోశాధికారిగా సాయికృపా ప్రమాణ స్వీకారం చేశారు.

## కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



ఎలిగేడు,జూలపల్లి మండలంలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండ వెంకటేవ్వర్లు పుట్టినరోజు వేడుకల్ని సోమవారం ఎలిగేడు మండల అధ్యక్షుడు బింగి రాజు,కార్యదర్శి రాయనవేని వేణి శ్రీనివాస్,జూలపల్లి మండల అధ్యక్షుడు అమరగొని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం స్వీట్లు, కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొట్టు భాస్కర్,బూర్ల రాజేష్,కోడూరి రాజేష్,రాజు, ఆంజ నేయులు, సిద్ధి, సంపత్, అడ్డగుంట తిరుపతి,పాండు వెంకటసాయి, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## బీసి హాస్టల్ నూతన భవనం ఏర్పాటు చేయాలని వినతి

### - టివివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు కర్రె శ్రీధర్‌రెడ్డి

**హుజూరాబాద్, ప్రభాతవార్త :**



బీసి హాస్టల్ నూతన భవనం ఏర్పాటు చేయాలని వెనుకబడిన తరగతుల శాఖ అధికారి రాజామోహన్‌కు టివివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు కర్రె శ్రీధర్‌రెడ్డి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ... చలి తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల విద్యార్థులు చలికి ఇబ్బంది పడుతున్నారని, విద్యార్థులకు దుప్పట్లు, స్వేటర్లు, వేడి నీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఏ ఒక్క వసతి గృహంలో మెనూ పాటించడం లేదని, పరిశుభ్రతను పాటించడం లేదని, ప్రతి రోజు ఏదో ఒక చోట ఫుడ్ పాయిజన్ జరుగుతుందని, అధికారుల పర్యవేక్షణ లేకనే ఇలా జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు కనీస మౌళిక వసతులు కల్పించాలని శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## వెదురుగట్ట జిపి భవనానికి 20 లక్షలు మంజూరు

**చొప్పదండి ప్రభతవార్త:**

మండల పరిధిలోని వెదురుగట్ట నూతన గ్రామ పంచాయితి భవనానికి ఇరువై లక్షల రూపాయల నిధులను కెటాయించిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పంచాయితి భవనానికి మరిన్ని నిధులు కేటాయిస్తానని తెలిపిన సుంకె రవిశంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెదురుగట్ట గ్రామ సర్పంచ్ సుచరిత దేవి ఆద్వర్యంలో పాలక వర్గ సభ్యులు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. ఎమ్మెల్యే రవిశంకర్ సహకారంతో మండలంలోని అత్యాధునిక హంగులతో నిర్మాణం పూర్తి చేస్తానని సర్పంచ్ తెలిపారు.




## ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం జరిగేవరకు పోరాటం ఆగదు

**మంథని రూరల్ - ప్రభాతవార్త**



రాష్ట్రంలో జరుగుతున్న ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం జరగే వరకు తమ పోరాటం ఆగదని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొర్రెంకల సురేష్, జిల్లాఉపాధ్యక్షుడు ఆర్ల సందీప్ పేర్కొన్నారు. సోమవారం ఛలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెలుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు కానిస్టేబుల్ నియామాకాల్లో దేహాదారుడ్య పరీక్షల్లో అనేక తప్పులు, కొత్త నిబంధనలు తీసుకవచ్చి అభ్యర్థులకు అన్యాయం జరిగిందన్నారు. కొత్త నిబంధనలతో అభ్యర్తులు అనేక ఇబ ందులకు ఒత్తిడిలకు లోనవుతున్నారని వారు పేర్కొన్నారు. ఈవెంట్‌లో ఎక్కడా లేని వి ధంగా పెంచారని అదేవిధంగా హైకోర్టు ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సాగర్ పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

**హుజూరాబాద్, ప్రభాతవార్త :**



మండలంలోని సింగాపూర్ గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబరిచ గెలుపొందిన విజేతలకు బిఆర్ఎస్ యువ నాయకులు వొడితెల ప్రణవ్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంద మంజుల - సమ్మిరెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మృతున్ని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**చొప్పదండి ప్రభాతవార్త:**




చొప్పదండి పట్టణానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కస్తూరి శ్రీదర్ తండ్రి మల్లేశం అనారోగ్యంతో మృతిచెందగా చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, నాయకులు కొత్త గంగారెడ్డి, లోక రాజేశ్వర్ రెడ్డి,మహేశుని మల్లేశం, మహ్మద్ షఫిక్ రహ్మాన్‌పాషా, దండే క్రిష్ణ, ఆరెల్లి చంద్రశేఖర్, నలుమాచురామకృష్ణ, ఆకుల సురేష్, వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మావురంమహేష్, కొక్కుల రాంమోహన్, కస్తూరి శేఖర్,పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. తొలుత పవిత్ర పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారి దర్శనానికి బారులు తీరారు. భక్తులు రాజన్నకు అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు.

## జాతీయ స్థాయి ఒలంపియాడ్‌కు అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థుల ఎంపిక

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి సైన్స్ ఒలంపియాడ్ 2వ దశకు ఎంపిక అయినట్లు అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ నరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...



విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో అంశాలను సమగ్రంగా విద్యార్థులకు విశ్లేషాత్మకంగా తెలుపాలని తద్వారా వివిధ అంశాల పట్ల అవగాహన పెరుగుతుందని అన్నారు. పోటీ పరీక్షలలో పాల్గొనడానికై విశ్వాసం కలుగుతుందని చెప్పారు. సైన్స్ ఒలంపియాడ్‌కు శివానిరెడ్డి (5వ తరగతి) , శ్లోక (6వ తరగతి), కృష్ణ ప్రతీక్ (7వ తరగతి), సాయి సంతోష్ (8వ తరగతి), సంయుక్త (3వ తరగతి), శ్రీవైష్ణవి (6వ తరగతి), అన్విత (6వ తరగతి), మల్లికార్జున్‌రెడ్డి (7వ తరగతి), సుమాక్షిత్ (7వ తరగతి), ఆద్యారెడ్డి (8వ తరగతి), మనోఙ్ఞ (8వ తరగతి), రిషింద్ర (9వ తరగతి) విద్యార్థులు బంగారు పథకం, ప్రశంస పత్రాలను సాధించారని ఆయన తెలిపారు. సైన్స్ ఒలంపియాడ్‌కు ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ప్రమాద భీమా చెక్కు అందజేసిన మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి బ్యాంక్ యొక్క ఖాతాదారుడైన ఆకుల రవి యొక్క కుటుంబ సభ్యులకు 1 లక్ష రూపాయల ప్రమాద భీమా చెక్కులను జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆకుల రవి ఒక ప్రమాదంలో మరణించగా మృతునికి ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాద భీమా సౌకర్యం ద్వారా అతని భార్య అయిన ఆకుల కౌసల్య కు 1 లక్ష రూపాయల చెక్కును మున్సిపల్ కమీషనర్ కెంసారపు సమ్మయ్య జమ్మికుంట బ్రాంచి మేనేజర్ ఒడ్డుల మహేందర్ అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ కెంసారపు సమ్మయ్య మాట్లాడుతూ... ఖాతాదారులకు కనీస డిపాజిట్‌తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంక్ వినియోగదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని అభినందించారు. 24 గంటలు ఏటిఏం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తుందని అన్నారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ ఒడ్డుల మహేందర్ వినియోగదారులకు మైక్రో ఏటిఏం, ఏఈపిఎస్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుందన్నారు. తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ. 3450 తో రుణాలను



అందిస్తున్నారని అలాగే రైతులకు వ్యవసాయ రుణాలను కూడా అందిస్తున్నారని తెలిపారు. జమ్మికుంట పరిసర గ్రామాలలో 21 బ్యాంకింగ్ కరస్పాండెంట్లు నియమించారని, తద్వారా పెన్షనర్లు, ఇతర ఖాతదారులు ఈ బ్యాంకింగ్ కరస్పాండెంట్లు వద్ద బ్యాంక్ లావాదేవీలను నిర్వహించుకోవచ్చని తెలిపారు. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావాల్సిన ఫోటో, జిరాక్స్ ను బ్యాంక్ యందు ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపారస్థులకు వ్యాపార వృద్ధికై రుణాలను అందిస్తున్నామని వినియోగదారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## కంటి వెలుగుపై మెడికల్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

**వెల్గటూర్,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు కంటి సమస్యలు దూరం చేసే లక్ష్యంతో సిఎం కెసిఆర్ ఈనెల 18 నుంచి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంపై వెల్గటూర్ పిహెచ్‌సిలో డాక్టర్ రమేష్ మెడికల్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.అనంతరం డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 18 నుంచి కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు,18 సంవత్సరాల పైబడిన అందరికి ఉచిత కంటి పరీక్షలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం ప్రతి గ్రామంలో నిర్దేశించిన తేదిల్లో ఉంటుందని,శిబిరం నిర్వహించు ప్రదేశం తదితర వివరాలను సంబంధిత గ్రామ పంచాయతీల్లో అందుబాటులో ఉంచడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు.ఈ కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొనే సిబ్బందికి తగు శిక్షణను అందిస్తున్నామని డాక్టర్ రమేష్ తెలిపారు.కంటి వెలుగు కేంద్రాల గుర్తింపు,పటిష్ట ఏర్పాట్లపై ఎంపిడివో సంజీవరావుతో కలిసి సమీక్షించారు.



### వార్తా కథనానికి స్పందన

## విద్యార్థినిలపై లైంగిక వేధింపు కేసులో ప్రభుత్వ ఉపాధ్యాయుడి సస్పెన్షన్ ఉత్తర్వు జారీ

**కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బిజేపీ మండల ప్రధాన కార్యదర్శి**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడంటూ గత వారం రోజుల కిందట ప్రభాతవార్త దిన పత్రికలో వచ్చిన శీర్షిక కథనానికి స్పందించిన జిల్లా విద్యాశాఖ విచారణ అనంతరం సదరు ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ఎండీ ఖలీలుద్దీన్‌ను సర్వీస్ నుండి తొలగిస్తూ, క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేసినట్లు తెలిసింది. ప్రభాతవార్త కథనంతో బాటు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి, ముదిమాణిక్యం గ్రామస్థుడు పోలోజు సంతోష్ సదరు ఇ గ్లీష్ ఉపాధ్యాయుడిపై కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా డీసీపీఓ ఐసీపీఎస్-డీసీపీయు కరీంనగర్‌తో బాటు ఎఫ్.ఏఓ, ఎస్ఎస్ శాఖల ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థినిలతో విచారణ చేసి సమర్పించిన విద్యార్థినిలను లైంగిక వేధింపులకు నిజంగానే గురి చేశాడని ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వులో పేర్కొన్నట్లుగా తెలిసింది. ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ఎండీ ఖలీలుద్దీన్ విద్యార్థినిలను నిజంగానే లైంగిక వేధింపులకు గురిచేశాడని విచారణలో విద్యార్థినిలు నిజాలను అధికారులకు ధైర్యంగా చెప్పినట్లు సమాచారం.

### తెలంగాణ స్థాయి చెస్ పోటీలలో

## అల్ఫోర్స్‌ట్రీ విద్యార్థుల ప్రతిభ



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** కరీంనగర్‌కు చెందిన జగన్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయిలో చెస్ పోటీలలో స్థానిక అల్ఫోర్స్‌ట్రీ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచారు. చెస్ అండర్ – 7 విభాగంలో రెండవ తరగతి విద్యార్థి రాణా, అండర్ – 14 విభాగంలో ఏడవ తరగతి విద్యార్థి అశ్మిత్‌సింగ్ మొదటి బహుమతులను గెలుపొందారిన పాఠశాలల చైర్మన్ రమణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు, పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. తమ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణిస్తున్నారని ఇందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. విజేతలకు బహుమతులను అందించిన వారిని అభినందించారు.

## పాడిపశువుల పునరుత్పత్తి సమస్యలపై అవగాహన



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండలంలోని లక్ష్మీపూర్, వచ్చునూరు గ్రామాలలో జిల్లా ప్రాంతీయ పశుసంవర్ధక శిక్షణ ఆధ్వర్యంలో పాడిపశువుల పునరుత్పత్తి సమస్యలపై అవగాహన సదస్సు, ఉచిత మెగా వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. మెగా పశువైద్య శిబిరాన్ని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. పాడిపశువుల ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి చెందారన్నారు. పశువుల గర్భకోశ నివారణ పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఉచిత మెగా పశు వైద్య శిభిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాలలోని పలు పశువులకు ఉచితంగా వైద్య శిభిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్.లింగారెడ్డి, గ్రామసర్పంచ్ వసంతవీరయ్య, ఉపసర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి, మధుసూదర్ రెడ్డి, దేవంపల్లి సొసైటీ చైర్మన్ లత్రప్రభాకర్‌రెడ్డి, పశు వైద్యులు శర్మ, డాక్టర్ ఎస్వీ రెడ్డి, రంజిత్‌రెడ్డి, కోటేశ్వర్, సాయిచైతన్య, దివ్య, అరవింద్‌రెడ్డి, సుష్మిత, సిబ్బంది విజయలక్ష్మి, అనిత, రైతులు పాదం రాజు పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తులను

## వెంటనే పరిష్కరించాలి

మొదటిపేజీ తరువాయి...

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్లతో కలిసి ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను పరిశీలన చేసి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. మొత్తం 72 అర్జీలు రాగా, అందులో రెవెన్యూ సంబంధిత 65 అర్జీలు ఉండగా, మిగతా శాఖలకు సంబంధించి 8 ఉన్నాయి. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి కె.ప్రసాద్ తదితరులున్నారు.

# గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా ఏకపక్ష నిర్ణయాలు సరికాదు

- రైతులు భూములపై హక్కులు కోల్పోకుండా ముందు చూపుతో కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తే విమర్శిస్తారా..అంటూ ఆగ్రహం..
- నాలుగేళ్లు అవుతున్న యావర్ రోడ్డు ఎందుకు విస్తరించడం లేదు..?
- జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ ఎమ్మెల్సీకి క్షమాపణలు చెప్పాలి.
- మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు
- తాటిపర్తి విజయలక్ష్మి,దేవేంధర్‌రెడ్డి
- మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా ఏకపక్ష నిర్ణయాలతో రైతుల భూములు లాక్కోవద్దని యావర్ రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని మున్సిపల్ మాజీ చైర్మన్ జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇంది రాభవన్‌లో సోమవారం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి, దేవేంధర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణంతో పాటు, కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

**మాస్టర్ ప్లాన్‌ను పట్టణంలోనే అమలు చేయాలి...:** యావర్ రోడ్డు విస్తరించేందుకు ఎందుకు చొరవ చూపడం లేదు. 2018 ఎన్నికల్లో లబ్ది పొందేందుకు హామీ ఇచ్చి నాలుగేళ్లు గడుస్తున్న యావర్ విస్తరణను పట్టించుకోవడం లేదన్నారు. జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ ఒక్కరోజు రాజకీయ పబ్బం గడుపుకునేందుకు అంటూ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిపై వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి బేషరతుగా క్షమాణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మా మున్సిపల్ పాలన ముగింపు సమయంలో మీకు 9 రోజులే సమయం ఉందంటూ వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే ఇప్పుడు తన పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. గ్రామాల్లో మాస్టర్ ప్లాన్ అమలుతో రైతులు తమ హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ముందు చూపుతో మాస్టర్ ప్లాన్‌తో రైతులు తమ భూములపై హక్కులు కోల్పోవద్దని చెప్పారని గుర్తు చేశారు. మాస్టర్ ప్లాన్ అమలు కోసం గ్రామ పంచాయతీలు తీర్మానాలు ఇచ్చాయంటూ మున్సిపల్ చైర్‌పర్సన్ చెప్పడంతోనే గ్రామాల సర్పంచ్‌లు ఆందోళన చెంది ప్రజావాణికి వచ్చారని, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రెస్‌మీట్‌లో మాట్లాడినందుకు కాదని వివరించారు. రైతుల పక్షాన కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తే ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని విమర్శించడం సరికాదని అన్నారు.

**ప్రజా పక్ష సమితి ఎక్కడబోయింది...?**

నాలుగేళ్ల క్రితం యావర్ రోడ్డు 100 రోజుల్లో విస్తరించాలని ఉద్యమించిన ప్రజాపక్ష సమితి ఎటుపోయిందని నిలదీశారు. అధికార పక్షాన్ని ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. యావర్‌రోడ్డు విస్తరణ మరోసారి ఉద్యమించాలని, రోడ్డు విస్తరణ కోసం కాంగ్రెస్ మద్దతు ఇస్తుందని అన్నారు. నాలుగు గోడల మధ్య తీర్మానం చేశారంటూ జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రావణి వాఖ్యానించడంపై మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండస్ట్రీయల్ జోన్, రిక్రియేషన్ జోన్లలో ఏయే సర్వే నంబర్లు ఉన్నాయో చెప్పడం లేదని అన్నారు. గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని చుట్టు ప్రక్కల గ్రామాల వ్యవసాయ భూములు ముట్టుకోవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్, కౌన్సిలర్ నక్క జీవన్, తిప్పన్నపేట సర్పంచ్ మేరుగు రమ్య, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు సిరాజోద్దిన్ మన్సూర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ధర రమేష్ బాబు పాల్గొన్నారు.

# బాలల హక్కులను ప్రతి ఒక్కరు కాపాడాలి

- బాలల హక్కులు, చట్టాలు, అధికారుల విధివిధానాలు పుస్తక అవిష్కరణ
- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు శోభారాణి



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** బాలల హక్కులు కాపాడాల్సిన భాద్యత అందరిపై ఉందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు శోభారాణి అన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్‌లో మహిళా, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ రూపొందించిన బాలల హక్కులు, చట్టాలు, అధికారుల విధి విధానాల పుస్తకంను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్‌తో కలిసి, శోభారాణి అవిష్కరించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ... గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బాలల సంరక్షణ కమిటిలు సరిగా ఉన్నప్పుడే పిల్లల రక్షణ బాగా ఉంటుందని అన్నారు. పిల్లల హక్కులకు భంగం కలుగకుండా అందరిని రక్షించాలని అన్నారు. పిల్లలు ఆపదలో ఉంటే చైల్డ్‌లైన్ 1098 ఉచిత నెంబర్‌ను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈవో ప్రియాంక, జిల్లా సంక్షేమ అధికారి సబితా, బాలల సంక్షేమ సమితి సభ్యులు రెండ్ల కళింగ శేఖర్, రాధ, అర్చన, విజయ్, చైల్డ్ లైన్ 1098 జిల్లా కో-ఆర్డినేటర్ సంపత్ ఇంచార్జీ డిసిపివో శాంత, జిల్లా వైద్యాధికారి జువేరియా, డిఈవో జనార్ధన్‌రావు, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కోటేశ్వర్, జిల్లా అధికారులు, అపరేషన్ స్మైల్ టీం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సర్పంచ్‌ల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

- స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్న కెసిఆర్ - మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సర్పంచ్‌ల హాక్కులను కాలరాసేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహారిస్తుందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజాప్రతినిధులపైన నిర్బ ంధం పెరిగిందని అదేవిధంగా స్థానిక సంస్థలను పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేసేవిధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ చర్యలు ఉంటున్నాయని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మంథనిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిర్ణయాలపైన నిరసన తెలిపే హాక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని సర ్పంచ్‌లు తమ హాక్కుల సాధనకోసం ధర్నాకు వెలుతుంటే ఎక్కడికక్కడే వారిని నిర్బంధించి అరెస్టు చేయటం విచారకరమన్నారు. సర్పంచ్‌లకు ఉన్న అధికారాలు తీసేసిని వాటిని అధికారుల చేతిలో పెట్టినన ప్రభుత్వం వారికి అనుకూలంగా ఉన్నవారికి వత్తాసు పలుకుతుందని ప్రతిపక్షపార్టీలకు చెందిన సర్పంచ్‌లకు వేదింపులకు గురిచేస్తుందన్నారు. స్థానిక సంస్థలకు సంబంధించిన వాటికి నిదులు కేటాయించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికా బద్దంగా నిర్వీర్యం చేస్తున్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వ వైఫలా ్యలను ఎండగట్టకుండా ప్రభుత్వం ఎకడికక్కకడ నిర్భందం ద్వార అణగదొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. అదేవిధంగా ఇందిరాపార్కు వద్ద నిరసనలు తెలియజేయకుండా ప్రభుత్వం జీవో విడుదల చేసి ప్రజాసమస్యలు బయటికి తెలియకుండా చేసిన బిఆర్‌ఎస్ ప్రభుత్వంకు హైకోర్టు ద్వార అనుమతులు తీసుకోవటం జరిగిందన్నారు. నాలుగు నెలల నుండి గ్రామపంచాయితీలకు రూ.1250 కోట్లు స్టేట్ ఫైనాన్సునుండి పంచాయితీలకు రావల్సి ఉండగా అదేవిధంగా 15వ ఫైనాన్సు నుండి రూ.35000కోట్ల రూపాయలు పంచాయతీలకు రావల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం వాటిని పక్కదారి పట్టించిందన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఒక్కరూపాయి కూడ ఇవ్వటం లేదని అప్పుల భాదతో సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. కొత్తపంచాయతీ రాజ్ జివో తీసుకవచ్చిన ప్రభుత్వం గ్రామపంచాయతీలకు వచ్చే నిధులను డిపిఓ ఆఫీస్ సరూ ్యలర్ ద్వార వాటిని ఎలక్ట్రిసిటీ తో పాటు వివిధ బకాయిల కింద జప్తు చేసుకుంటుందన్నారు. అదేవిదంగా సర్పంచ్‌లను భయాందోళనలకు గురిచేస్తూ గ్రామాల్లో అభివృద్ధి పనులు 30రోజుల్లో పూర్తి చేయకుంటే సర ్పంచ్‌లను సస్పెండ్ చేస్తామని భయభ్రాంతులకు గురిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు వెంటనే నిధులు విడుదల చేయాలని సర్పంచ్‌ల అధికారాలు అధికారుల చేతిలో పెట్టకుండా సర్పంచ్‌లకు పూర్తి స్థాయిలో అధికారాలు ఇవ్వాలని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న గ్రామపంచాయితీలకు నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాపరంగా పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు రావల్సిన డిఎంఎఫ్ నిధులు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఇతర జిల్లాలకు తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో సర్పంచ్‌లకు పూర్తిస్వేచ్ఛనిచ్చి గ్రామాభివృద్ధి తోడ్పాడు అందించగా నేడు బిఆర్‌ఎస్ ప్రభుత్వం వాటిని కాలరాస్తుందన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల దా ్వర లబ్దిదారులకు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని బ్యాంకు అధికారులు బకాయిల కింద నిలిపివేస్తున్నారని దీనిపైన ఆర్బీఐకి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో భూపాలపల్లి జిల్లా డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, కిసాన్‌సెల్ కోఆర్డినేటర్ శశిభూషణ్‌కాచే, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, ఆజీంఖాన్, మంథని సత్యం, నూకల బానయ్య, యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు ఎరుకల ప్రవీణ్, బిసిసెల్ అద్యక్షుడు భండారి ప్రసాద్, మద్దెల రాజయ్య, అక్కపాక సదయ్య, జిల్లా సోషల్‌మీడియా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రాపిడ్ ఓపెన్ చదరంగం విజేత విశాల్



**ఎలిగేడ్,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర స్థాయి రాపిడ్ ఓపెన్ చదరంగం ఫోటోల్లో ఎలిగేడు మండలం కేంద్రానికి చెందిన తాటిపల్లి విశాల్ అండర్ 13 విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం సాధించాడు. కరీంనగర్‌లోని జగన్ చెస్ ఆకాడమీ వైశ్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ప్రథమ స్థానం సంపాదించిన పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ చేతుల మీదుగా నగదుతో పాటు మెమెంట్‌ను అందుకున్నారు. తెలంగాణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కన్నె కృష్ణ జీనియస్ చెస్ ఆకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అక్కినపల్లి నాగరాజు, కూచి కుమార్ నిర్వహకులు కేశెట్టి జగన్, తాటిపల్లి సతీష్ బాబు, జీనియస్ చెస్ క్రీడాకాడమీ డైరెక్టర్ కంకటి అనిష్, కుమార్, వంగల సతీష్ కుమార్ లతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

# రెండవ విడత కంటి వెలుగు విజయవంతం చేయాలి

- జడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దృష్టి లోపంతో ఎవరు ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టి అమలు చేస్తుందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ అన్నారు. జనవరి 18 నుండి ప్రారంభించనున్న రెండవ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని ఆమె పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, జడ్పిటిసిలు, మున్సిపల్ చైర్ పర్సన్లతో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం సమీక్షా సమావేశంలో ఇజల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ... ఒకప్పుడు మధ్య వయస్సు వారిలో దృష్టిలోప సమస్యలు ఉండేవని అన్నారు. మారుతున్న కాలం ఆహారపు అలవాట్లు, ఇమ్యూనిటి సన్నగిల్లడంతో చిన్న వయస్సు వారిలో కూడా దృష్టిలోప సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. జిల్లాలోని 313 గ్రామ పంచాయితీలలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో 2018లో మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. 2023లో నిర్వహించనున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం కొరకు ఒక మెడికల్ అఫీసర్, ఒక సూపర్‌వైజర్, ఒక ఆప్తమిస్టిక్, ఇద్దరు యంపిహెచ్‌ఎ, ముగ్గురు ఆశాలు, ఒక డిఈవో మొత్తంగా తొమ్మిది మందితో కూడిన 48 బృందాలను సిద్ధం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో రూరల్‌లో 29, అర్బన్‌లో 19 బృందాలతో పాటు ఆదనంగా మరో 4 బఫర్ బృందాలతో మొత్తం 52 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. ప్రతి గ్రామ పంచాయితీలో క్యాంపు నిర్వాహణకు షెడ్యూల్‌ను సిద్ధం చేయడం జరిగిందని పేర్కొన్నారు. నేటి నుండి గ్రామ పంచాయితీ వారిగా క్యాంపు నిర్వాహణకు అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించుకొని క్యాంపు నిర్వహణకు అనువైన స్థలాన్ని గుర్తించాలని సూచించారు. 18 సంవత్సరాలు పైబడిన వారందరికి, రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి పరీక్షలను నిర్వమించి కళ్ళద్దాలను అందించడం జరుగుతుందని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొని అర్హులైన వారందరికి కళ్ళద్దాలను అందించాలని తెలిపారు. ఇప్పటికే 40 వేల రీడింగ్ గ్లాసెస్ తెప్పించడం జరిగిందని, ప్రిస్క్రైబ్డ్ అద్దాలు అవసరం ఉన్న వారికి శిబిరం నుండే అర్డర్ పెట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. అపరేషన్ అవసరం ఉన్నవారికి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అపరేషన్ చేయించడం జరుగుతుందన్నారు. కోవిడ్ వ్యాక్సినేషన్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేసి 100 శాతం వ్యాక్సినేషన్ పూర్తిచేసి, రాష్ట్రంలో కరీంనగర్‌కు మంచి గుర్తింపును తీసుకువచ్చారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈవో ప్రియాంక, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి జువేరియా, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, జిల్లా అధికారులు, జడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన విక్కుర్తి రాజు(39) అనే యువకుడు గత ఐదు రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా రాజు కుటుంబం నిరుపేద కావడంతో కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోగా మల్యాల గ్రామానికి చెందిన స్వామి వివేకానంద సేవా సమితి సభ్యులు 50 కిలోల బియ్యం, 4 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద సేవా సమితి సభ్యులను గ్రామ ప్రజలు అభినందించారు.

## ప్రమాదవశాత్తూ షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండ లంలోని రాంరెడ్డిపల్లె గ్రామంలో యాపకాయల రాజు ఇంట్లో ప్రమాదవశాత్తూ షార్ట్ సర్క్యూట్ జరిగి పెద్ద ఎత్తున మంటలు చెలరేగి ఇంట్లోని గృహో పకరణాలు పూర్తిగా దగ్ధమ య్యాయి. వెంటనే ఈ హటా త్పరి ణామం నుండి తేరుకున్న అక్కడున్న వారు కట్టెతో మేయిన్ వైరును కొట్టగా కరెంటు సరఫరా నిలిచిపోయి ప్రాణాపాయం తప్పిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ సందర్భంగా రాజు భార్య రమణ మీడియాతో మాట్లాడుతూ గత నాలుగైదు రోజులుగా మా ప్రాంతంలోని ఇళ్ళలో కరెంటు సరఫరాలో ఏదో లోపం ఉందని ఏ విద్యుత్ ఉపకరణాన్ని ముట్టుకున్నా షాక్ కొడుతుందని స్థానిక విద్యుత్ సిబ్బందికి తెలిపామని వారు విద్యుత్ లైన్ పరీక్షించి ఎలాంటి ఇబ్బంది లేదని ఎర్త్ ప్రాబ్లం వల్ల అలా జరిగి ఉంటుందని సరిచేసామని అన్నారని కానీ ఈరోజు మాకు ప్రాణాపాయం తప్పి గృహోపకరణాలు దగ్ధమై సుమారు ముప్పై వేల వరకు నష్టం వాటిల్లిందని మాది నిరుపేద కుటుంబమని నా భర్త రాజు ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్ళాడని మాకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం చెల్లించి మా కుటుంబాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కాగా ఇట్టి విషయంపై సెస్ ఏఈని వివరణ కోరగా వారు వాటర్ హీటర్ వేసి మర్చిపోవడం వల్లే సంఘటన జరిగి ఉంటుందని సంఘటన స్థలాన్ని సందర్శించిన సెస్ సిబ్బంది తెలిపారని అన్నారు. సంఘటనా స్థలాన్ని సందర్శించిన బిజెపి పార్టీ నాయకుడు చిగురు వెంకన్న మాట్లాడుతూ విదునయత్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం సంభవించిందని తక్షణమే సెస్ చైర్మన్ స్పందించి ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

### - ఆలయంలో ప్రత్యేక పూజలు

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు ఆలయంలో ఉదయం ప్రాత:కాలం స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే కుంకుమ పూజ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. వేకువ జామున మహిళలు మంగళ హారతులతో స్వామివారికి హారతులు ఇస్తున్నారు. సోమవారం ఆలయంలో 25వ పాశవాన్ని వినిపించారు. అలాగే తిరుప్పావై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ధనుర్మాస ఉత్సవాలతో ఆలయంలో పండుగ వాతావరణం నెలకొంది.

## బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రజాదివస్

సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త :



జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం రోజు 11 గంటల నుండి 2 గంటల వరకు ప్రజాదివస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు న్యాయం చేయడానికి ప్రజాదివస్ కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్‌లో ప్రజల వద్ద నుండి 10 ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఫిర్యాదులు పెండింగ్‌లో పడకుండా ఫిర్యాదిదారులతో నేరుగా మాట్లాడి చట్ట ప్రకారం సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. సివిల్ సమస్యలు కోర్టులో పరిష్కరించుకోవాలని సూచించడం జరిగిందన్నారు. భూమిని నమోదు చేయమని లేదా పౌర వివాదాలకు పాల్పడాలని మరియు పరిష్కరించాలని ఎవరైనా బెదిరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి సంఘటనలకు సంబంధించి ప్రజలు మా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సివిల్ తగాదాల్లో ఏ అధికారి కూడా తలదూర్చకూడదని ఏ అధికారి అయినా సివిల్ తగాదాల్లో ఇబ్బందికి గురిచేస్తే నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలు ఖండించిన కాంగ్రెస్ నేతలు



వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో నిన్నటి రోజున బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి తెలిపారు. వేములవాడ వంద పడకల ఆసుపత్రి కోసం 2001లో సేవ్స్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన 120 గుంటల భూమి చుట్టూ ప్రహారీ గోడ ఇటీవల నిర్మాణం జరిగి కనిపిస్తుందని, ఇట్టి నిర్మాణం కొరకు దరఖాస్తు పెట్టుకున్నది ఎవరు, వారి వివరాలు కావాలని కోరుతూ సోమవారం నాడు కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 కోట్ల కుంభకోణం అని స్థానిక ఎమ్మెల్యే ప్రతిపక్షాలపై రుద్ది కుంభకోణాన్ని బయటపెట్టలేని పరిస్థితిలో జర్మనీ జారుకున్నాడని ఆరోపించారు. ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని ఆధారాలతో 25 కోట్లకు సంబంధించిన కుంభకోణాన్ని బయటపెట్టడం జరిగిందన్నారు. 100 కోట్ల కుంభకోణంపై పూర్తి అవగాహన ఉండే అన్ని ఆధారాలతో డాక్యుమెంట్‌లతో సహా మున్సిపల్ కమిషనర్‌కు అందజేశామన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్థానిక ఎమ్మెల్య ఎవరున్నారో బిఆర్ఎస్ నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు. సేవ్ స స్వచ్ఛంద సంస్థ పేరు మీద ఉన్నటువంటి 3 ఎకరాల భూమి ఏమైంది, ఉన్నదా కబ్జాకు గురైందా అనేది ఎమ్మెల్యే బయటపెట్టాలన్నారు. ఇప్పటికే 25 కోట్ల కుంభకోణాన్ని బయటపెట్టామని బిఆర్ఎస్ నాయకులకు చేతకాకపోతే మరో 75 కోట్ల కుంభకోణాన్ని కూడా పూర్తి ఆధారాలతో బయటపెడతామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, తూము మధు, కనికరపు రాకేష్, ఎర్రం ఆగయ్య, ప్రభాకర్‌రెడ్డి, వస్తాది కృష్ణ, ఖమ్మం గణేష్, కూరగాయల ఆగయ్య, చిలివేరి శ్రీనివాస్గౌడ్, నాగుల విష్ణు, అక్కనపెల్లి నరేష్, వనపర్తి శంకర్, కొలకాని రాజు, నాగుల మహేష్, సాబీర్ తదితరులు ఉన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త :



ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. తొలుత పవిత్ర పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారి దర్శనానికి బారులు తీరారు. భక్తులు రాజన్నకు అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు.

## వేములవాడలో న్యాయవాదుల నిరసన

వేములవాడ, ప్రభాతవార్త :



వరంగల్, నిజామాబాద్ జిల్లాలో న్యాయవాదులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ వేములవాడ కోర్టు విధులను బహిష్కరించి సోమవారం న్యాయవాదులు కోర్టు ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గడ్డం సత్యనారాయణరెడ్డి, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్‌గౌడ్, చెర్ల ఆనంద్ కుమార్, కొడిమ్యాల పురుషోత్తం, పిట్టల మనోహర్, పిల్లి మధు, నాగుల సంపత్, కాతుబండ నర్సింగరావు, నక్క దివాకర్, కందుల క్రాంతి కుమార్, అవధూత రజనీకాంత్, గంగరాజు, రాజ్ కుమార్, తాహెర్ పాషా తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని గండి లచ్చపేట గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లు పేద ప్రజలు అండగా ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం చెక్కులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి లక్ష్మి, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, ఉపసర్పంచ్ సామేందర్, బిఆర్ఎస్ నాయకులు దేవయ్య, బాబు, పొన్నం శంకర్, దేవుని రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సెస్ చైర్మన్

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని రామన్నపల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, జిల్లా యాదవ సంఘం నేత ఆత్మకూరి చంటి యాదవ్ తన జన్మదినం సందర్భంగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావును మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా యాదవ, ముదిరాజ్ సంఘం నేతలు చంటి యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, మండల యాదవ సంఘం అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్, జిల్లా యాదవ సంఘం నేతలు వీరవేణి మల్లేష్ యాదవ్, ఆసరి బాలరాజు యాదవ్, మిరాల శ్రీనివాస్ యాదవ్, గొట్ల ఐలయ్య యాదవ్ చరణ్ యాదవ్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు బల్లేపు సిద్దన్న, శ్రీశైలం, మండల నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్ యాదవ్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా కోల్‌కారిడాల్ రోడ్డు

## స్పీడ్ బ్రేకర్లు, కల్వర్టుల వద్ద చర్యలు తీసుకోవాలి-కార్మికులు

రామగిరి, జనవరి09, ప్రభాతవార్త

మండలంలోని సింగరేణి సంస్థ సెంటీనరీకాలనీ నుంచి యైంటిక్లైలైన్ మీదుగా గోదావరిఖని వరకు నిర్మించిన కోల్ కారిడాల్ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారుతుందని కార్మికుల్లోంచి, కార్మిక సంఘాల నాయకుల్లోంచి, పలువురు సింగరేణి అధికారుల్లోంచి గుసగుసలు వినిపింస్తున్నాయి. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ గతంలో సెంటీనరీకాలనీ నుంచి యైంటిక్లైలైన్ మీదుగా గోదావరిఖని వరకు నిర్మించింది. అయితే ఈరోడ్డు సెంటీనరీకాలనీ జోన్2 (శ్రీలంక క్వార్టర్ల) నుంచి జెఎన్‌టీయూ కళాశాల వరకు ఏర్పడ్డా గుంతలతో ప్రయాణికులు ప్రమాదాల భారీన పడుతున్నారు. అదే విధంగా సోలర్ ప్లాట్ వద్ద సింగరేణి సంస్థ ప్రమాదాలు జరుగకుండా వేగనిరోధక నిర్మూలనలో భాగంగా ఏర్పటు చేసిన స్పీడ్ బ్రేకర్లు (పెద్దవి) ఎత్తుగా ఉన్నాయని దీంతో పలువురు ప్రమాదాలకు గురైతున్నారన్నారు. అదే విధంగా ముల్కలపల్లి వద్ద ఉన్న కల్వర్టుల వద్ద రోడ్డు కలుపడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి (టేపర్ వరుస క్రమంలో కలుపలేదని) రోడ్డును



కలిపారని దీంతో ఇవి ఏర్పడకపోవడంతో ఇటీవలే కాలంలో అనేక మంది కార్మికులు, పలువురు ప్రయాణికులు ప్రమా దాలకు గురైతున్నారని కార్మికు ల్లోంచి, కార్మిక సంఘాల నాయకు ల్లోంచి, పలువురు సింగరేణి అధికారుల్లోంచి గుసగుసలు వినిపింస్తున్నాయి. ఇదే రోడ్డు వేంట ఇద్దరు ఆర్జీ2,3 జీయంలు, జీయం కార్యలయంలోని అధి కారులు సైతం ఈ సెంటీనరీకాలనీ నుంచి యైంటిక్లైలైన్ మీదుగా ప్రయాణం సాగిస్తున్నారని సంబంధిత అధికారుల తక్షణమే స్పందించి మారో ప్రమాదం ఎవరికి జరుగక ముందే ఈ ప్రాంతంలోని గుంతలను కూడ్చాలని, అదే విధంగా స్పీడ్ బ్రేకర్లు, కల్వర్టుల వద్ద రోడ్డును (టేపర్ వరుస క్రమంలో కలుపాలని) కార్మికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

### గుంతలను కూడ్చాలి, స్పీడ్ బ్రేకర్లను సరిచేయాలి..బిఆర్ఎస్ నాయకులు బురుగు రాజుగౌడ్,

సంబంధిత అధికారుల నిర్లక్ష్యంగా నిత్యం డ్యూటీకి వెళ్లే పలువురు సింగరేణి కార్మికులు, పలువురు ప్రయాణికులు ప్రమాదాలకు గురైతున్నారు. గత రోజులుగా పలువురు మండలంలోని సింగరేణి సంస్థ సెంటీనరీకాలనీ నుంచి యైంటిక్లైలైన్ మీదుగా గోదావరిఖని వరకు నిర్మించిన కోల్ కారిడాల్ రోడ్డుపై ప్రమాదాలకు గురై య్యారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు సెంటీనరీ కాలనీ జోన్2



(శ్రీలంక క్వార్టర్ల) నుంచి జెఎన్‌టీయూ కళాశాల వరకు ఏర్పడ్డా గుంతలను కూడ్చాలి, అదే విధంగా వాహనాల స్పీడ్ నివారణకు ఏర్పాటు చేసిన బ్రేకర్లను సరి చేయాలి, అలాగే రోడ్డుమధ్యలో ఉన్న కల్వర్టుల వద్ద రోడ్డును స్లోప్ క్రమంలో ఏర్పటు చేసి రాత్రివేళ సమయంలో కొన్ని లైట్లు వెలుగడం లేదు వాటిని సరిచేయాలి బిఆర్ఎస్ సీనియర్ యువనాయకులు బురుగు రాజుగౌడ్,

# అంబాల ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించిన సిద్ధిపేట జిల్లా అడిషనల్ ఎస్‌పి మహేందర్

జమ్మికుంట, ప్రభాత వార్త:

సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్‌లో బహుజన సాహిత్య అకాడమీ (ఎంఎస్‌కె) టీమ్ వ్యవస్థాపకులు ముక్కెర సంపత్ ఆధ్వర్యంలో గత నెలలో ఢిల్లీలో నిర్వహించిన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ వివిధ రంగాలలో నైపుణ్యత కలిగిన అందరికి జాతీయ అవార్డులు అందుకున్న వారికి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి కలలపై మక్కువైన జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) డప్పు, ఆర్ట్, పాటల రంగాలలో జాతీయ కళారత్న అవార్డు తీసుకున్న సందర్భంగా సిద్ధిపేట జిల్లా అడిషనల్ ఎస్‌పి మహేందర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ.... మట్టిలో ఉన్నటువంటి మాణిక్యాలను వెలికితీస్తూ మరింతగా ఈ సమాజానికి గొప్పగా పరిచయం చేస్తున్నటువంటి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణకు ప్రభను ఆ సంస్థకు పరిచయం చేసిన హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన కవి గాయకులు ముక్కెర సంపత్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభు చేతి నుండి జాలువారిన అద్భుతమైన చిత్రాల ప్రజా ప్రతినిధులు, అదికారులు, ప్రజల మన్నలను పొందుతూ తమ చిత్రాలు ద్వారా సమాజంలో గొప్ప గుర్తింపు తెచ్చుకుని జీవిస్తున్నట్లు తెలుపుతూ తమ డప్పు కళ ద్వారా గల్లిలో ఉన్నటువంటి డప్పు వాయిద్యాన్ని ఒక కళగా మార్చాలని తపనతో 2018లో హుజురాబాద్‌లో కళా రవళి అసోసియేషన్ నిర్వహించినటువంటి వేదికలో ప్రపంచ గిన్నిస్ బుక్‌కు రికార్డును సృష్టించారు. సుమారు 1500 మంది డప్పు కళాకారులకు నాయకత్వం వహించిన ఘనత ఆయన సొంతమని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి గొప్పగా సన్మానం



ఏర్పాటు చేసిన ఆడిషనల్ ఎస్‌సి మహేందర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు. ఇలాంటి అవార్డులు, సన్మానాలు మరింత బాధ్యతను సమాజంలో పెంచుతాయని తెలిపారు. కళలు కళ కోసం కాదని, ప్రజల కోసం పనిచేయాలని నల్ల రాధాకృష్ణ స్ఫూర్తితో ముందుకు సాగుతూ సమాజంలో ఉన్నటువంటి నిరుపేదలకు తమ వంతు సాయశక్తుల సేవా కార్యక్రమాలు చేస్తూ సహాయం అందిస్తున్నట్లు ప్రభు తెలిపారు.

# జ్యోతిష్మతి లో టెక్నాలజీస్ ఆఫ్ ఫ్యూచర్‌పై అవగాహన

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులతో అమెరికా వైస్ ప్రెసిడెంట్ క్యాప్ జెమిని అవగాహన కల్పించారు. టెక్నాలజీస్ ఆఫ్ ఫ్యూచర్ అను అంశంపై మాట్లాడుతూ... ఆధునాతన టెక్నాలజీస్ అయిన డాటా సైన్స్, ఆర్టిఫిషియల్, ఇంటలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, మెషీన్ లర్నింగ్ వంటి అంశాలను నేర్పడం అద్భుతమైన ప్యాకేజీతో ఉద్యోగాలు లభిస్తాయని వివరించారు. విద్యార్థులు ఒక్క నిముషాన్ని కూడా వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమయాన్ని ఇప్పుడు వృధాచేస్తే భారీ మూల్యాన్ని చెల్లించాల్సి వస్తుందని అన్నారు. జీవితంతో చదువుని సమతుల్యం చేసుకొన్నాం, విద్యార్థులు కొంటెతనాన్ని విడిచి, జీవితాన్ని సీరియస్‌గా తీసుకుని శిఖరాలు చేరుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల చైర్మన్ జువ్వాడీ సాగరరావు, ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.... విద్యార్థులు చక్కని ప్రణాళికత ముందుకెళ్ళాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాక్స్ స్కిల్ ల్యాబ్ డైరెక్టర్ మహేష్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువకుడి వైద్య చికిత్సకు సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన సాగర్ అనే యువకుడు అనారోగ్యం బారిన పడగా అతనికి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ ను స్థానిక నాయకులు కోరగా స్పందించిన ఎమ్మెల్యే సాగర్ వైద్య చికిత్సకు రూ. 35వేల సిఎంఆర్ఎఫ్ ద్వారా చెక్కును మంజూరు చేయించారు. ఈ మేరకు సోమవారం సాగర్ తండ్రి గంగవ్వకు రామన్నపేట సర్పంచ్ గడ్డం జలజ, బిఆర్ఎస్ నాయకులు రియాజ్ ఆధ్వర్యంలో అందజేశారు. యువకుడి వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# డివైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ నాయకుల ముందస్తు అరెస్ట్

జమ్మికుంట, ప్రభాత వార్త:



సోమవారం ఛలో ప్రగతి భవన్ ముట్టడికి బయలుదేరిన డివైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ నాయకులను జమ్మికుంట పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్య క్షులు రాము, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రత్నాకర్ మాట్లాడుతూ... అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ నూతన అభ్యర్థులకు పరీక్షల్లో ఈవెంట్స్ లో అన్యాయం జరిగిందని తక్షణమే ఎస్ఐ కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని, 1600/800 మీటర్ల రన్నింగ్ పాసైన అభ్యర్థులందరికి మెయిన్స్ ఎగ్జామ్స్‌కి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. హైకోర్టు 7 మార్కులను కలపాలని ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని అన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షల్లో తప్పు ప్రశ్నలకు మార్కులను కలపాలని పేర్కొన్నారు. తక్షణమే ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో రాము, రత్నాకర్, శ్రావణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన బల్మూరి వెంకట్

జమ్మికుంట, ప్రభాత వార్త:



హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలోని ఉప్పలపల్లి, ఉప్పల్, శంభునిపల్లి, కమలాపూర్, శ్రీరాములపల్లి, శనిగరం, జమ్మికుంట మండలంలోని జమ్మికుంట, ధర్మారం, అంకుశాపూర్, మడిపల్లి, ఆబాది జమ్మికుంట, మాచనపల్లి, బిజిగిరిషరీఫ్, పెద్దంపల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన వివిధ ప్రమాదాలలో గాయపడిన వారి కుటుంబాలను ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బల్మూరి వెంకట్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్‌లో జ్యోతిష్మతి విద్యార్థుల ప్రతిభ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్‌లోని జీఎంఆర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఉమెన్స్ పాలిటెక్నిక్ కళాశాలలో జనవరి 5,6 తేదిలలో జరిగిన డిస్ట్రిక్ లెవెల్ ఇంటర్ పాలిటెక్నిక్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ - 2023 జ్యోతిష్మతి కళాశాలల విద్యార్థులు సత్తా చాటారు. ఫిజికల్ డైరెక్టర్ ఆర్. వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో వివిధ క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులు కబడ్డీ, ఖోఖో, టేబుల్ టెన్నిస్, చెస్, త్రిపుల్ జంప్, షార్ట్ పుట్, 400 మీటర్ల రన్‌లో విజేతలుగా నిలిచారు. జ్యోతిష్మతి క్రీడాకారులు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించారు. ఈ సందర్భంగా జ్యోతిష్మతి కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చైర్మన్ జువ్వాడీ సాగర్ రావు, ప్రిన్సిపల్ డాక్టర్ కె. శ్రీనివాస్ రావు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. 40 మంది విద్యార్థులు బహుమతులు అందుకోవడం కళాశాలకే గర్వకారణమని అన్నారు. గెలుపొందిన విద్యార్థులు ఫిబ్రవరి 3,4 తేదిలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

# కెసిఆర్ సేవాదల్ క్యాలెండర్ ఆవిష్కరణ

ముత్తారం, ప్రభాతవార్త.

పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ చేతుల మీదుగా కెసిఆర్ సేవా దల్ క్యాలెండర్‌ను మంథనిలోని ఆయన రాజగృహంలో ముత్తారం కెసిఆర్ సేవాదల్ మండల అధ్యక్షుడు ఎడ్ల సంతోష్ సోమవారం ఆవిష్కరించారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్యాలెండర్‌లో పొందుపరుస్తూ రూపొందించడం పట్ల కెసిఆర్ సేవా దల్ నాయకులను జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పు సుగుణ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్‌లాల్ తదితరులున్నారు.

## టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఐదవ మహాసభలను జయప్రదం చేయాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఈనెల 13,14 తేదీలలో రంగారెడ్డి జిల్లాలోని మన్నెగూడ కేంద్రంగా నిర్వహించే టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఐదవ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు స్వామి పిలుపునిచ్చారు. బరంపూర్‌లోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మహేందర్‌యాదవ్ సమక్షంలో మహాసభలకు సంబంధించిన గోడ ప్రతులు, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ ఈ మహాసభలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కేరళ మాజీ ఆరోగ్య శాఖ మంత్రి కెకె శైలజ టీచర్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని, ఈ మహాసభలలో విద్యారంగా, ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించి తీర్మాణాలను ప్రవేశ పెట్టి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నగేష్, రవీందర్ ఉపాధ్యక్షులు చిన్నయ్య, ప్రజ్ఞజ్యోతి కోశాధికారి విజయ్, కార్యదర్శి లింగన్న, విజయకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైద్యం అందక ఇంటర్ విద్యార్థి మృతి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



వైద్యం అందక ఆదివాసీ యువకుడు మృతి చెందిన ఘటన జెండాగూడలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వడగావ్ గ్రామ పంచాయతీ పరిధిలోని జెండాగూడ గ్రామంలో హఠాత్తుగా తొడసం రాజు (17) అనే విద్యార్థి మృతి చెందాడు. రాజుకు అమ్మ, ఒక చెల్లి ఉంది. తొడసం రాజు ఉట్నూర్ మండల కేంద్రంలోని పూలాజీ బాబా కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం గ్రామంలో పుష్యమాసం సందర్భంగా తొడసం వంశీయులు పెన్ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చురుకుగా పనులను చేశాడని తెలెఇపారు. సాయంత్రం ఎప్పటి లాగానే నిద్రపోయాడని, సోమవారం ఉదయం 4గంటల ప్రాంతంలో ఒక్కసారిగా శ్వాస అడక విలవిలలాడుతున్న కొడుకును గమినించిన తల్లి గ్రామస్తులకు సమాచారం అందించగా వెంటనే గ్రామస్తులు ఇంద్రవెల్లి మండల కేంద్రానికి ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకువచ్చారు. అప్పటికే మార్గమధ్యలోనే ప్రాణాలను కోల్పోయారని డాక్టర్ నిర్ధారించారు. రాజు మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## పాఠశాలల సమస్యలను పరిష్కరించండి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండలంలోని కేజీబీవీ, ఆశ్రమ, గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్ డిమాండ్ చేశారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలో ప్రజా ఫిర్యాదులు విభాగంలో ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డికు సమస్యలకు సంబంధించిన వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంద్రవెల్లె మండలంలోని కేజీబీవీ పాఠశాలలలో పాఠ్యపుస్తకాలు లేక నష్టపోతున్నారన్నారు. విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్న పుస్తకాలు అందలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఏవీఎస్ జిల్లా అధ్యక్షుడు తుమ్రం ఈశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు కనక ముల్కు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల ద్వారా గర్భిణులకు పోషకాహారం

నేరడిగొండ, ప్రభాతవార్త:

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని మండల సూపర్‌వైజర్ మంజుల అన్నారు. సోమవారం మండలంలోని రాజురా, బంధంరేగడి అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లల హాజరు శాతం, పౌష్టికాహారం, సరుకుల సరఫరా, తదితర వాటిని పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్వహణ సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఆమె వెంట అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

## గిరిజన ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరండి

### -ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె. వరుణ్‌రెడ్డి

ఉట్నూర్, ప్రభాతవార్త:



గిరిజన ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఐటీడీఏ పీఓ కె.వరుణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల తమ సమస్యలను పరిష్కరించాలంటూ పీఓకు దరఖాస్తులను సమర్పించారు. ఉట్నూర్ మండలంలోని దేవానగర్ గ్రామానికి చెందిన రామిడి లక్ష్మి తనకు ఉపాధి హామీ జాబు కార్డు ఇప్పించాలని, బేల మండలంలోని దౌన గ్రామానికి చెందిన కెఏ. లేతుబాయ్ వీరాసత్ భూమి పట్టా మంజూరు చేయాలని దరఖాస్తులను సమర్పించారు. ఆయా ఆర్జీలను పరిశీలించిన పీఓ శాఖల వారీగా కేటాయించారు. ఈ ప్రజావాణిలో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దిలీప్‌కుమార్, అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొమురం బాలు, ఈఈ రాథోడ్ బీమ్‌రావ్ పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే విజయాలు సాధ్యం

### - జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



సమిష్టి కృషితోనే విజయాలు సాధ్యమని జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్‌రెడ్డి అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో అనుక్షణం అహ ర్నిశలు జిల్లా ఎస్పీ ఆదేశాలను అనుసరిస్తున్న జిల్లా పోలీసు అధికారులందరి సమన్వయ కృషితోనే ఆదిలాబాద్ జిల్లా దేశంలోనే అత్యంత సురక్షితమైన జిల్లాగా ఐదవో స్థానాన్ని సంపాదించింది. ఈక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ ఘనత కష్టడి అహర్నిశలు జిల్లా ప్రజలకై పని చేసిన ప్రతి ఒక్క పోలీసు అధికారికి సిబ్బందికి దక్కుతుందని తెలియజేశారు. ఈవిషయం జిల్లా పోలీసుల ప్రత ఒక్కరిదని, సమిష్టి కృషితోనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎస్ శ్రీనివాస్‌రావు, సి. సమైజాన్‌రావు, డీసీఆర్‌బీ డీఎస్పీ పోతారం శ్రీని వాస్, పరిపాలన అధికారి యూనుస్ అలీ, సీసీ దుర్గం శ్రీనివాస్, సీఐలు కె. పురుషోత్తం, జె. కృష్ణమూర్తి పాలొగ్గన్నారు.

## ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

ఉట్నూర్, ప్రభాతవార్త:

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాదవ్ అశోక్‌కుమార్, మూగ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దిలేష్ చౌహాన్‌లు అన్నారు. సోమవారం పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని పీఓకు అందజేశారు. ఈసందర్భంగా పీఓ వరుణ్‌రెడ్డి తన చాంబర్‌లో ఎస్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రస్తుతం చాలా ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు నిపుణుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ స్థానాల్లో ప్రత్యేక ట్యూటర్లను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జాదవ్ రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు శీతల్‌చౌహన్, ఉట్నూర్ మండల బాధ్యులు వామన్‌రావు, దినేష్, ఆత్మరాం పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ వార్త



## బహుజన రాజ్యాధికారం స్థాపించడమే వీబీఏ లక్ష్యం

### తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి చౌదంతే కమలేశ్

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారాన్ని స్థాపించడమే వంచిత



బహుజన అఘాడి పార్టీ లక్ష్యమని వీబీఏ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి చౌదంతే కమలేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పర్యటించారు. మిలింద్ నగర్ బుద్ధ విహార్‌ను సందర్శించి, అంబేద్కర్, బుద్ధుడి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన కొనసాగుతుందన్నారు. ఈ దొరల పాలనకు అంతం చేసి బహుజన రాజ్యాధికార స్థాపన దిశగా అడుగులు వేయాల్సిన సమయం అసన్నమైందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనువడు అడ్వకేట్ ప్రకాష్ అంబేద్కర్ స్థాపించిన వంచిత్ బహుజన ఆఘాడి పార్టీని బలోపేతం చేయాలనికోరారు. ఈకార్యక్రమంలో వంచిత్ బహుజన అఘాడి జిల్లా నాయకులు సందీప్, నాగసేన్, విద్యాసాగర్, శ్రీకాంత్, మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే , బాబాసాహెబ్, స్థానికులు కామరాజ్, గౌతం, దిలీప్, భారత్, మధుకర్, బాబా పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నిక

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని అన్ని గ్రామాల నుంచి వచ్చిన విశ్వబ్రాహ్మణులు నేరడిగొండ సరస్వతీ శిశు మందిరంలో మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా మండజి శ్రీనివాస్‌ను ఎన్ను కున్నారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీరామోజీ వెంకటరమణ, కోశాధికారి సుభా షలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులు సుభాష్, చంద్రశేఖర్, కుంటాల మాజీ సర్పంచ్ నారాయణ, చొక్కపెల్లి రాములు వ్యవహరించారు. ఈకార్యక్రమంలో విశ్వబ్రాహ్మనులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన జడ్పీటీసీ

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండలంలోని కుంటాల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను మండల జడ్పీటీసీ అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శరీర ధృడత్వం పెరుగుదలకు కృషి చేస్తుందని, మానసికోల్లాసం కలుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కుంటాల సర్పంచ్ అశోక్, నేరడిగొండ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, బిక్కు టీచర్ సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.





# సీఎం కేసీఆర్ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మారుస్తున్నారు

- రెండుసార్లు గద్దెనెక్కి ఇచ్చిన హామీలను మరిచిన కేసీఆర్
- పేదలకు వెంటనే డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి
- పేద ప్రజలతో కలిసి మోహన్‌రావు పటేల్ మహాధర్నా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి కేసీఆర్ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మారుస్తున్నారని, పేద ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నిలబెట్టుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు బోస్లే మోహన్‌రావు పటేల్ అన్నారు. సోమవారం రోజు భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో లోకేశ్వరం మండల కేంద్రంలో ప్రజలు ప్లకార్డులతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం లోకేశ్వరం మండల తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మీ సమస్యలన్నింటిని కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగిన న్యాయం జరిగేలా చూస్తానని హామీనివ్వడంతో ధర్నాను విరమించారు. అనంతరం స్థానిక రాంచందర్ రావు ఫంక్షన్‌హాల్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో సభా కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నియంతృత్వ పోకడలతో కూడిన పరిపాలనను చూసి రాష్ట్ర ప్రజలు అయో మయానికి గుర వుతు న్నారని అన్నారు. తన మోస పూరిత ప్రకట నలు, హామీలతో రెండు సార్లు గద్దెనెక్కి, ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి ఒక్కొక్కరి నెత్తిమీద లక్షల కొద్ది అప్పు లు పెట్టి కూర్చున్నాడని వాపో యారు. ఇగ ఎన్ని కల సమయంలో డబుల్ బెడ్‌రూమ్‌ల విషయం గురించి చిలుక పలుకులు పలికుతూ మాటలు మా త్రం కోటలు దాటాయని, కానీ చేతలు మాత్రం శూన్యం అన్నారు. ఇక ఎన్నికల సమ యంలో ప్రజలకు కళ్లబొల్లి మాటలు చెప్పి ఇప్పుడు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వకఉండా మొహం చాటేస్తున్నాడని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కేసీఆర్ ఎన్నికల ముందు అర్హులందరికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని, ప్రస్తుతం జాగ ఉన్నవారికి ఇంటి నిర్మాణం కొరకఉ 5 లక్షల రూపాయలు ఇస్తామనడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టి 8 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ఇప్పుడేమో జాగ ఉన్నవారికి 3 లక్షలు ఇస్తామని కొత్త డ్రామా ఆడుతున్నారని అన్నారు. అరకొరగా కట్టిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు ఇప్పుడే శిథిలావస్థకు చేరాయని అన్నారు. ఎన్నికల సమయంలో తన మోసపూరిత మాటలతో మభ్యపెట్టి పేదల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన స్థానిక ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి నేడు ఇదే పేద ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించలేని చేతకాని దద్దమ్మ అని ఎద్దేవచేశారు. పేద ప్రజలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇప్పించలేని ఫేయిల్యూర్ ఎమ్మెల్యేగా విఠల్‌రెడ్డిని అభివర్ణించారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. 2018 ఎన్నికల్లో సిఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని, పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు అందించాలన్నారు. లేనియెడల ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని బీజేపీ నాయకులు హెచ్చరించారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణల పై అధికారుల మూకుమ్మడి దాడి

**బెల్లంపల్లి,ప్రభాతవార్త:**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని టాకరీయ నగర్‌లో ప్రభుత్వ భూమి 170పి.పిలో కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని ఆక్రమించి భూమిలో రెండు ఇల్లు నిర్మాణాలు చేపట్టారు. ఆక్రమిత భూమిలో రెడు ఇల్లు నిర్మాణాలు చేయడంపై రెవెన్యూ అధికారులు ఇన్ని రోజులు పట్టించుకోకుండా ఉండగా స్థానికులు ఈ భూఆక్రమణ పై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఆక్రమణలు తొలిగించాలని ఆదేశించడంతో తహసిల్దార్ కుమారస్వామి, బెల్లంపల్లి రూరల్ సీ.ఐ కోట బాబురావు, టూటౌన్ ఎస్.ఐ ఆంజనేయులు, మున్సిపల్ సిబ్బంది అక్కడికి చేరుకొని జేసిబి సహాయంతో అక్రమ ఇళ్ళను కూల్చివేశారు. ఈ భూమి తమదని పేర్కొంటూ హైకోర్టు నుంచి స్టేటస్ కో ఉందని లావుడ్యకేల్ దార్ అనే వ్యక్తి తహసిల్దార్‌కు పత్రాలు చూపించగా ఇది ప్రభుత్వ భూమి అని ఇక్కడ ఎలాంటి ఆక్రమణలు చేపట్టవద్దని స్టేటస్ కో ఇరువురుకి వర్తిస్తుందిన చెప్పారు. తమ ఇళ్ళను అన్యాయంగా కూల్చారాని బాధితులు పేర్కోనడం చర్చనీయాంశంగా మారింది. బెల్లంపల్లి పట్టణంలో టాకరీయ నగర్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమించి చేపట్టిన ఇళ్ళ నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని తాహసిల్దార్ కుమారస్వామి తెలిపారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ సిబ్బంది అక్రమ ఇళ్ళ కూల్చివేతల పై మాట్లాడారు. ప్రభుత్వ భూమి 1.5ఎకరాలు ఆక్రమించారని, ఆ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశల మేరకు అక్రమ ఇళ్లను కూల్చివేసినట్లు తెలిపారు. ఆ స్థలంలో అక్రమ ఇళ్ళ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఈ విషయమై జిల్లా కలెక్టర్‌తో సంప్రదించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**జన్నారం, ప్రభాతవార్త:**
రొడ్డు ప్రమాదంలో గాయపడిన పందెన అశోక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు ఆదివారం రాత్రి మృతి చెందినట్లు జన్నారం ఎస్.ఐ పోచంపల్లి సతీష్ తెలిపారు. జన్నారం మండల కేంద్రంలో జింకల పార్కు వద్ద ఆదివారం రోజు జరిగిన కారు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయని, ఆందులో అతని ఇద్దరు స్నేహితులు ఇంకా మంచిర్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు.

## నాటిన ప్రతి మొక్కను నీరు పోసి సంరక్షించాలి

**జన్నారం, ప్రభాతవార్త:**



నర్సరీలో నాటిన ప్రతీ మొక్కకు నీరు పోసి సంరక్షించాలని ఎం.డి.వో అరుణా రాణి అన్నారు. సోమవారం జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామంలో నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సరీలో పండ్ల మొక్కలను పెంచడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొవాలని నర్సరీ నిర్వహకులకు సూచించారు. పలు రకాల చెట్లు నాటి అవి పాడవకుండా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాడి గంగాధర్, ఏపిఓ రవీందర్, కార్యదర్శి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్ల పంపిణి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం ఇటీవలే రక్తహీనత ప్రభావితమైన ఆసిఫాబాద్ జిల్లాతో పాటుగా మరో ఎనిమిది జిల్లాలోని గర్భిణిలకు పౌష్టికాహారం కిట్లను పంపిణి చేయాలని సీఎం కేసిఆర్ ఆదేశాలతో గర్భిణిలకు న్యూట్రిషన్ కిట్లను పంపిణి చేయడం జరిగిందని సర్పంచ్ అరుణ



తెలిపారు. సోమవారం మండలంలోని గుండి గ్రామంలో గర్భిణి స్త్రీలకు సర్పంచన పౌష్టికాహారం కిట్లను పంపిణి చేశారు. తల్లి,బిడ్డలు సురక్షితంగా ఉండేలా వారికి సరైన పోషఖాలు అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని తెలిపారు. పౌష్టికామారం కిట్లలో కిలోల న్యూట్రిషన్ మిక్స్ పౌడర్, కిలోలఖర్జురం, మూడు ఐరన్ సప్లిమెంట్ సిరప్‌లు, 500 గ్రాముల నెయ్యి, అల్బెండజోల్ మాత్రుల,కప్పులు, ప్లాస్టిక్ బకెట్లు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మోహన్, ప్రవీణ్, మల్లేష్, ఏఎన్ఎం సంగీత, ఎంఎల్‌హెచ్‌పి లావణ్య, అంగన్‌వాడీ, ఆశా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగాల అక్రమాలపై బాధితులకు న్యాయం చేయాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
నిర్మల్ పట్టణంలోని మున్సిపల్‌లో పారిశుద్య కార్మికుల ఉద్యోగాల నియామకంలో జరిగిన అక్రమాల వలన అనేకమంది దగ్గర తీసుకున్న కోట్లాది రూపాయలను తిరిగి వాళ్లకు ఇచ్చి, అర్హులైన వారికి ఉద్యోగాలను



భర్తీ చేయాలని బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. బాధితులకు న్యాయం చేయనియెడల బీజేపీ ఆధ్వర్యంలో త్వరలో ఆందోళన కార్యకమ్రాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సోమవారం రోజు బీజేపీ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఇంచార్జి రావుల రాంనాథ్ మాట్లాడుతూ గతంలో మున్సిపల్ పారిశుద్య కార్మికుల ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి బాధితుల వద్ద కోట్ల రూపాయలు వసూలు చేశారని, వెంటనే బాధితులకు న్యాయం చేయాలన్నారు. లేనియెడల బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టి బాధితులకు తగు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, మాజీ మున్సిపల్ చైర్మెన్ అప్పాల గణేష్ చక్రవర్తి, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీ, జిల్లా కార్యదర్శి గాదె విలాస్, పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్, అంజుకుమార్‌రెడ్డి, అయ్యన్నగారి రాజేంధర్, పోశెట్టి, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులను మరచిన తెలంగాణ ప్రభుత్వం

### -ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని కృష్ణ

**బెల్లంపల్లి,ప్రభాతవార్త:**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం కొత్త బస్టాండ్ చౌరస్తాలో గల ఎంసిపిఐ(యు)పార్టీ అమరవీరుల స్థూపం వద్ద కామ్రేడ్ భీమ్ రెడ్డి నరస ింహారెడ్డి శతజయంతి ఉత్సవాలను ఎంసీసీఐ(యు)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని కృష్ణ ఘనంగా నిర్వహించారు. అనంతరం సబ్బని కృష్ణ మాట్లా డుతూ భూమి,బుక్తి,విముక్తి కోసం ఆనాడు రజాకార్లను,పెత్తందార్లను నిజాంగుండాలను,భూస్వాములను ఎదురించి వేలాదిమంంది ప్రాణా త్యాగాలు చేసి లక్షలాది ఎకారాల భూములను పేదలకు పంచిన, వందలాది గ్రామాలకు విముక్తి కలిగించిన నిస్వార్ధ పోరాట యోధు లు,మహెూన్నతమైన మంచి కమ్యూ నిస్టులను తెలంగాణ ప్రభుత్వం విస్మరి ంచిందన్నారు.,అమరవీరుల ఊసే లేదని,తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ అమరవీరులకు అరుదైన గౌవరం దక్కడం లేదని పోరా టాలు,ఉద్యమాలు చేసి సాధించిన హక్కులను,చట్టాను కాలరాస్తూ దనార్జనేద్యేయంగా ప్రభుత్వ




భూముల అమ్మకాలు జరుగుతుందన్నారు,ప్రజావ్యతిరేక పాలనను కొనసాగి స్తుందని,తెలంగాణ రైతాంగ పోరాటయోధుల విగ్రహాలను ట్యాంక్‌బండ్ పై ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్బని రాజేంద్రప్రసాద్, పసులేటి వెంకటేష్, కొండ శ్రీనివాస్, బర్ల స్రవంతి, సబ్బని విజయలక్ష్మి, కాంపల్లి రాధ, కామెర పద్మ, రాజశేఖర్, వంశీ, ఆకాష్, మల్లేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో అవినీతి ఔట్ సోర్సింగ్ ఉద్యోగిపై చర్యలేవి...!

**-- ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి అండగా నిలుస్తున్నది ఎవరు...??**
**-- ఆర్‌డిఎంఏ ఆఫీస్‌లో ఇతనికి అండగా నిలుస్తుంది ఎవరు**
**-- నిజాలు రాస్తున్న మీడియాపై దుష్ప్రచారం**
**-- డివైఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు రాము, రత్నాకర్**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



జమ్మికుంట మున్సిపాలిటీ ఆఫీస్‌లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అవినీతి లీలలు ఒక్కొక్కటి ఆధారాలతో సహా మీడియా బయటపెట్టినప్పటికి అతనిపై చర్యలు తీసుకునేందుకు అధికారులు ఎందుకు స్పందించడం లేదని డివైఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు రాము, రత్నాకర్ అన్నారు. జమ్మికుంట మీడియాతో మాట్లాడుతూ.... ఒక చిరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగి తనకున్న రాజకీయ పలుకుబడి, అంగబలం, ఆర్థిక బలంతో నన్ను అడిగేది ఎవరని, నేనే సానిటేషన్ ఇన్స్పెక్టర్ అనే రీతితో సానిటేషన్ ఇన్స్పెక్టర్‌ను రాకుండా చేస్తూ ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తూ తను చెప్పిందే విధంగా చివరికి మున్సిపల్ ఆఫీస్‌నే శాసించే లెవెల్‌లో అతని పనితీరు ఉన్నప్పటికి అతనిపై చర్యలు తీసుకోవడానికి అధికారులు ఎందుకు భయపడుతున్నారో అర్థం కాక బాధితులు తలలు బాధు కుంటు న్నారని వారు అన్నారు. ఒక సామాన్యుడు కనీస పూరిగుడిసె లేని అభాగ్యులు 60 గజాల స్థలంలో గుడిసె వేసుకుని నివసిస్తుంటే కనీసం నోటిసులు ఇవ్వకుండా చర్యలు తీసుకునే మున్సిపాలిటీ ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి చేస్తున్న అక్రమాల విషయంపై అధికారులు ఎందుకు స్పందించడం లేదో దీని వెనుక ఉన్న బడా నాయకులు ఎవరు అనే అంతుచిక్కని ప్రశ్న ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధీగా పనిచేస్తున్న జర్నలిస్టుకు ఆకారణంగా తిడుతున్న ఆ అవుట్ సోర్సింగ్ ఉద్యోగిపై ప్రజల తిరుగుబాటు త్వరలోనే ఉంటుందని వారు తెలిపారు. పరిధీలోనే కాదు వరంగల్ గల రీజినల్ మున్సిపల్ డెవలప్‌మెంట్ ఆడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో కూడా ఇతని పెత్తనం కొనసాగిస్తున్నట్లు సమాచారం ఉన్నదని వారు అన్నారు. ఆర్ఎండిఏ ఆఫీస్‌లో పనిచేస్తున్న ఒక అధికారితో ఇతను సత్సంబంధాలు పెట్టుకుని అతనితో ఆర్థిక లావాదేవీలు నడుపుతూ తన అవినీతి సామ్రాజ్యాన్ని ఎవరు అడ్డుకోకుండా తన పనులు చేసుకుంటున్నాడని స్థానిక ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. త్వరలోనే పట్టణానికి చెందిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగి బాధితులు ఒక పక్కా ప్రణాళిక ప్రకారం ఇతనికి సహకరిస్తున్న ఆ ప్రముఖ ఉద్యోగి బండారం కూడా బయట పెట్టడానికి బాధితులు రంగం సిద్ధం చేసుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఏది ఏమైనా అమాయకుల భూముల కబ్జాలు చేసి వారిని ముప్పు తిప్పలు పెడుతున్న ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అక్రమాలకు అడ్డుకట్ట వేసే వరకు మీడియా వెనుకడుగు వేయకూడదని మీడియాకు అండగా ప్రజా సంఘాలు ఉంటాయని న్యాయం వైపు పోరాడే జర్నలిస్టులకు ప్రజల మద్ధతు ఉంటుందని వారు అన్నారు. బెదిరింపులు వచ్చినప్పటికి భయపడే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు ప్రజలకు తెలిపారు. మీడియాకు ప్రజల అండదండలు ఉన్నంత వరకు ఇలాంటి అవినీతి అధికారులకు భయపడే ప్రసక్తి లేదని మరోసారి పత్రిక ముఖంగా తెలియజేస్తున్నామని వారు తెలిపారు.

# అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేయిర్

**- సైన్స్ ఫేయిర్‌ను ప్రారంభించిన మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, కలెక్టర్‌లు**
**- నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆకట్టుకుంటున్న సైన్స్‌ఫేయిర్**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కేంద్రంలోని కొండాపూర్ సమీపంలో గల సేయింట్ థామస్ పాఠశాలలో సోమవారం రోజు రాష్ట్రస్థాయి సైన్స్ ఫేయిర్ (విద్యావైజ్ఞానిక ప్రదర్శన) కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జడ్పిచైర్‌పర్సన్ విజయలక్ష్మి, కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీలు జ్యోతి ప్రజ్వలన చేసి అట్టహాసంగా ప్రారంభి ఎగ్జిబిట్లను తిలకించి అభినందించారు. మూడు రోజులపాటు జరుగనున్న రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్స్పైర్ అవార్డ్స్, మానక్ ప్రదర్శన 2023ని మంత్రులు, ఉన్నతాధికారులు లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి 516 మంది విద్యార్థులు, 280 మంది ఇన్స్పైర్ విజేతలతో పాటు గైడ్ టీచర్లు ఈ సైన్స్ ఫేయిర్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ బాల శాస్త్రవేత్తలుగా భవిష్యత్తులో అనేక నూతన ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం నుంచి జాతీయ స్థాయికి 50 ప్రదర్శనలు పంపనున్నట్లు మంత్రి తెలిపారు. గత ఏడాది తెలంగాణకు 8 ఉత్తమ ప్రదర్శనలు ఎంపికవడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఈసందర్భంగా విద్యార్థు లను మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభినందించారు. మన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి వేదికలపై జపాన్, కంబోడియా దేశాలలో పాల్గొనిసత్తా చాటారని అన్నారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడకు వెళ్లిన సత్తా చాటాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అని పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేయాలన్నారు. 50వ రాష్ట్రస్థాయి ప్రదర్శనకు అన్ని ఏర్పాట్లు చేసిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా పాలనాధికారికి ధన్యవాదాలు తెలిపారు. ఇక్కడకు వచ్చిన విద్యార్థులు జిల్లాస్థాయి ఉత్తములుగా ఉండి రాష్ట్రస్థాయికి వచ్చారని, ఇక్కడ నుంచి జాతీయస్థాయికి వెళ్లాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రపంచవ్యాప్తంగా శాస్త్ర సాంకేతిక రంగాల్లో అనేక మార్పులు వస్తు న్నాయని అన్నారు. నిత్యం మన దైనందిక జీవితంలో జరిగే సంఘ టనలతో నూతన ఆవిష్కరణలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతీ జిల్లా నుంచి 14 మంది ఎంపికయ్యారని, మంచి ప్రదర్శనతో ఆకట్టు కోవాలన్నారు. సరస్వతి నిలయం నిర్మల్ జిల్లాలో ఈ కార్యక్రమం జరుగడం ఎంతోగొప్ప విషయ మన్నారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ద్రపర్శన నిర్మల్‌లో నిర్వహించడం ఎంతో హర్షదాయకమన్నారు. హైదరాబాద్ కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మూడు రోజులపాటు విద్యార్థులకు, టీచర్లకు అన్ని రకాల సదుపాయాలు కల్పించినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన, అదనపు కలెక్టర్‌లు హేమంత్ బోర్కడే, రాంబాబు, ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, ఆజ్మీర రేఖాశ్యాం నాయక్, ఎమ్మెల్సీలు రఘోత్తమ్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్, ట్రిపుల్ ఐటీ వైస్ చాన్స్‌లర్ వెంకటరమణ, ఆర్‌జెడి సత్యనారాయణ రెడ్డి, డిఈవో రవీంధర్‌రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను
# పరామర్శించిన బల్మూరి

*ప్రభాతవార్త, ఇల్లందకుంట:*

ఇల్లందకుంట మండలంలోని కనగర్తి, సిరిసేడు, ఇల్లందకుంట, సీతంపేట, బూజునూరు, రాచపల్లి గ్రామలలో ఇటీవల మృతి చెందిన, వివిద ప్రమా దాలలో గాయపడిన వారి కుటుం బాలను ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్య క్షులు బల్మూరి వెంకట్ పరామర్శించి తన ప్రభాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంత్రి గంగుల పరామర్శ

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*



మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య పటేల్ ఇటీవల మృతి చెందాగ సోమవారం వారి నివాసంలో మంత్రిని జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, లక్ష్మి, జిల్లా ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు ఎలుక ఆంజనేయులు, మానకొండూరు నియోజకవర్గం జడ్‌పిటిసిలు తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మెండి చంద్రశేఖర్ లు కలిసి పరామర్శించి నివాళులు అర్పించారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన
# శిశుమందిర్ విద్యార్థిని

*ముధోల్, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా తెలంగాణ సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంఘీకశాస్త్రం టాలెంట్ టెస్ట్‌లో ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిరం ఉన్నత పాఠశాల విద్యార్థిని సంగోల్ల జో య్తి ఉత్తమ ప్రతిభకనబరిచి రాష్ట్రస్తాయికి ఎంపికైనట్లు ప్రధానాచార్యులు సారథి రాజు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకుల చేతుల మీదుగా మెడల్, ప్రశంసాపత్రం , ప్రైజ్‌మనీ అందుకుంది. ఎంపికైన విద్యార్థిని ఈనెల 19వ తేదిన హైదరాబాద్‌లో జరిగే టాలెంట్ టెస్టులో పాల్గొంటారని తెలిపారు. ఈసందర్భంగా ట్యాలెంట్ టెస్ట్‌కు ఎంపికైన విద్యార్థినికి పాఠశాల ప్రభందకారణి సభ్యులు, ఆచార్యులు, విద్యార్థులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి విద్యా,వైజ్ఞానిక ఏర్పాట్లను
# పరిశీలించిన జిల్లా కలెక్టర్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా కేంద్రంలోని కొండాపూర్ సమీపంలో గల సేయింట్ థామస్ హైస్కూల్‌లో ఈనెల 9,10,11వ తేదిలలో నిర్వహించే రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శనివారం రోజు అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, రాంబాబులతో కలిసి పరిశీలించారు. అలాగే గౌతమ్ మాడల్ స్కూల్, విజయహైస్కూల్, డ్యాంగాపూర్ ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్‌లను సందర్శించారు. సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. మొదటిసారిగా రాష్ట్రస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శన మన నిర్మల్ జిల్లాలో నిర్వహిస్తున్నారని, ఈ ప్రదర్శనకు జనవరి 9న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభిస్తారని, ఏర్పాట్లను ఘనంగా చేయాలని సూచించారు. 33 జిల్లాల నుంచి వచ్చే విద్యార్థులకు, గైడ్ టీచర్లకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. 25 భోజన కౌంటర్లను ఏర్పాటుచేయాలని, విద్యార్థులకు, ఉపాధ్యాయులు, విఐపిలకు సఫరేట్‌గా ఏర్పాట్లు చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి, ఎంఆర్‌వో సుభాష్ చందర్, ప్రభాకర్, సెక్టోరల్ అధికారి పద్మ, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13న శ్రీగోదా
# రంగనాథస్వామి వారి కళ్యాణం

*ప్రభాతవార్త, ఇల్లందకుంట:*



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లంద కుంట శ్రీసీతా రామచంద్ర స్వామి దేవాలయంలో ఈనెల 13 శుక్రవారం రోజున ధనుర్మాస ముక్కోటి ఉత్సవాలలో భాగంగా శ్రీగోదా రంగనాథస్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వ హించ బడునని ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు. కళ్యాణంలో పాల్గొనే దంపతులు రూ.500 చెల్లించి రసీదును పొంది, స్వామివారి కళ్యాణ మహోత్స వంలో పాల్గొని తీర్థ ప్రసా దాలను స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నారు.

# ప్రజావాణిలో సమస్యల పరిష్కారానికి కృషి

**- జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసమ ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల జిల్లా కలెక్టర్ చాంబర్‌లో ఆర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సిర్పూర్ (యు) మండలం మహాగావ్ గ్రామానికి చెందిన కడప శ్రీదేవి తాను గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్నప్పుడు కంటిచూపు పూర్తిగా కోల్పోయానని సదరం సర్టిఫికెట్ ఇప్పించి పెన్షన్ మంజూరుతో పాటు కంటి శస్త్ర చికిత్స కొరకు ఆర్థిక సహాయం చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. కెరమెరి మండలం ఇందాపూర్ గ్రామానికి చెందిన దుర్గం శంకర్ తాను నిరుపేద వికలాంగుడినని ఏ పని చేయలేని పరిస్థితుల్లో అవస్థలు పడుతున్నానని తనకు ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్‌నగర్ పట్టణంలోని సంజీవయ్య కాలనికి చెందిన పెంటపర్తి లక్ష్మణ్ తనకు 63 సంవత్సరాలు ఉంటాయని, నిరుపేద అయిన తనకు ఆసరా పథకం కింద వృద్యాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. అదే విధంగా జిల్లాలోని పలు మండలాలకు చెందిన ప్రజలు పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ఆర్జిలు సమర్పించుకున్నారు. ప్రజా వాణి కార్యక్రమంలో అందిన ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ఆత్మీక సమ్మేళనంతో జనసంద్రమైన బెజ్జూర్

బెజ్జూర్,ప్రభాతవార్త :

బెజ్జూర్ మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం మొత్తం జనసంద్రమైంది. ఈ సభకు ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రంసక్కు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా బెజ్జూర్ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. రూ. 200 నుండి పెన్షన్ రూ. 2 వేల వరకు పెంచిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనని అంతే కాకుండా రైతుబంధు, రైతు భీమా అందించి రైతులను ఆదుకుంటున్నామని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదిముబాకర్ ద్వారా ఆడపిల్లల తల్లిదండ్రులకు ఎంతో చేయూత అందుతుందని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రోడ్లు, వంతెనలు ఇదివరకే నిర్మించామని ఒకే వాగురై 11 వంతెనలు నిర్మించిన ఘటన కూడా తమదేనని వారన్నారు. మ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా సిర్పూర్ ఎమ్మెల్యే ప్రజా సంక్షేమ కోసం కృషిచేస్తున్నారని ఎక్కడ ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా తానున్నానని అండగా ఉంటూ భరోసా కల్పిస్తున్నాడని పౌష్టికాహార లోపంతో బాధపడే గర్భిణిల కోసం ప్రభుత్వాని కంటే ముందే సొంతంగా ఖర్చుచేసి పౌష్టికాహారాన్ని అందించాడని అంతే కాకుండా ఖర్చు చేసి పౌష్టికాహారాన్ని అందించాడని, నియోజకవర్గంలోని వివిధ పనుల నిమ్తిం కాగజ్‌నగర్‌కు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడకుండా నిత్యాన్నదాన సత్రాన్ని నిర్వహిస్తూ పేద ప్రజల ఆకలి తీరుస్తూన్నాడని కరోనా సమయంలోనూ ప్రజలకు అనేక రకాల సేవలు చేశాడని ఇలాంటి నాయకుడు దొరకడం నియోజకవర్గ ప్రజల అదృష్టమని, కావున ప్రజల ఆశీర్వాదం తప్పకుండా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మానెపల్లి మండలంలోని పలువురిని టీఆర్ఎస్ పార్టీలోకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు డోకె రోజారమణి, దుబ్బుల నానయ్య, జడ్పిటిసి పంద్రం పుష్పలత, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు కొంద్ర జగ్గాగౌడ్, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# గూడెం గ్రామంలో విషాదం

- **తల్లి, కొడుకు మృతి**
- **మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లి**
- **కాగజ్‌నగర్ ప్రైవేటు ఆసుపత్రిలో శిశువు మృతి**
- **కుటింబీకులు, బంధువుల మిన్నంటిన రోధనలు**

చింతలమానేపల్లి,ప్రభాతవార్త :



చింతలమానేపల్లి మండలం గూడెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గూడెం గ్రామానికి చెందిన దిగిడే శ్రీను భార్య దిగిడే శోభ శనివారం పురిటి నొప్పులు రావడంతో అంబులెన్స్‌లో కౌటాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో తలోడి వద్ద ప్రసవించింది. రక్త స్రావం ఎక్కువగా ఉండడంతో కౌటాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శిశువు ఆరోగ్యం బాగేనందు కాగజ్ నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అంది ం చారు. తల్లి పరిస్థితి విషమంగా ఉండడంతో కౌటాల ఆసుపత్రి నుండి శనివారం మంచి ర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. చికిత్స పొం దుతూ తల్లి ఆదివారం రాత్రి 7 గంట లకు మృతిచెందగా, శిశు వు రాత్రి 9 గంలకు పిడ్స్ రావడంతో కాగజ్‌నగర్ ఆసుపత్రిలో మృతిచెందాడు. కాగా మృతిరాలికి ముగ్గురు ఆడపిల్లలున్నారు. తల్లి, కుమారుడు ఒకేసారి మృతిచెందడంతో మం డలంలో తీవ్ర విషాదం నెలకొంది.

## ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి

బెజ్జూర్, ప్రభాతవార్త :

బెజ్జూర్ మండలంలోని రంగనాయక స్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు జాడి దిగంబర్,పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# జిపిడిపి శిక్షణ కార్యక్రమం

పెంచికల్‌పేట్,ప్రభాతవార్త :


పెంచికల్‌పేట్ మండలంలోని ఎల్కపల్లి రైతు వేదిక యందు గ్రామ పంచాయతీ అభివృద్ధి యాక్షన్ యతారు చేయుటకు డీఎల్‌పిఓ సురేష్ బాబు ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు ఎంపీడీఓ గంగాసింగ్, ఎంపీవో గౌరి శంకర్, వ్యవసాయశాఖ అధికారులు రాజుల నాయుడు, ఏపీవో, ఆశా, అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆట స్ఫూర్తిగా ఆడాలి

**-ఎస్ఐ మధూకర్**

జైనూర్,ప్రభాతవార్త :



క్రీడాకారులు ఆటల సందర్భంగా క్రీడాస్ఫూర్తిగా ఆడాలని ఎస్ఐ మధూకర్ అన్నారు. సోమవారం మండలంలోని మార్లవాయి గ్రామంలో ప్రొఫెసర్ హైమాన్‌డార్ఫ్ స్వారక క్రీడా పోటీలు ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనమ ఆట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు ఆట స్ఫూర్తిగా ఆడాలని పిలుపునిచ్చారు. కబడ్డీ, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఈనెల 11న మార్లవాయిలో నిర్వహించనున్న ప్రొపెసర్ హైమాన్‌డార్ఫ్,బెట్టి ఎలిజబెత్ దంపతుల వర్ధంతి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్‌రావు, సార్మెడి జుగ్నాక దేవురావు, నాయకులు కనక వెంకటేశ్వర్‌రావు, తదితరులు ఉన్నారు.

# ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

బెజ్జూర్,ప్రభాతవార్త :

ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ (ఏటిఏ) నూతన క్యాలెండర్ (2023)ను సిర్పూర్ శాసన సభ్యులు కోనేరు కోనప్ప, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే ఆత్రం సక్కు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఏటిఏ ముందుండి పోరాటం చేసి సాధించడం అభినందనీయమని అన్నారు. హక్కులతోపాటు గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకిత భావంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమలంఓ ఏటీఏ జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్, బెజ్జూర్ మండల ఏటీఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సడ్మిక వెంకటేష్, చింతపూరి రాజరాం, ఆదివాసి ఉపాధ్యాయులు పొర్తెటి రమేష్, పరదేశి, బక్కయ్య, వినోద, విజయలక్ష్మి, బెజ్జూర్ జట్పిటిసి పంద్రం పుష్పలత, ఆదివాసి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఆర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి





**- జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలు,ధరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ జి.రవి అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ మంద మకరంద్,హాజరై ప్రజల నుండి ఆర్జీలు,ఫిర్యాదులు స్వీకరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు ధరఖాస్తులను పరిశీలించి,బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు.పెండింగ్‌లో ఉన్న ఆర్జీలపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు.రెవెన్యూ ,భూ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారం చూపాలని ఆదేశించారు.కాగా సోమవారం ప్రజావాణికి మొత్తం 16 ఫిర్యాదులు,వినతులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,పర్యవేక్షకులు,తదితరులు పాల్గొన్నారు.

## నిధులు కేటాయించాలని మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం సమర్పించిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కేటిఆర్ ను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కేటిఆర్‌కి వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు డబ్బులు పంట రుణానికి సద్దుబాటు చెయ్యద్దు

**- జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్**



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** రైతు బంధు డబ్బులను పంట రుణానికి సద్దుబాటు చేయకూడదని బ్యాంకర్లను జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2022-23 సంవత్సరానికి సంబంధించి వ్యవసాయ, అనుబంధ రంగాలకు చెందిన రుణ పరిమితులు నిర్ధారణపై జిల్లా కలెక్టర్ అధ్యర్యంలో జిల్లా స్థాయి సాంకేతిక కమిటి సమావేశం నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య శాఖకు చెందిన ఉమ్మడి జిల్లా అధికారులు, బ్యాంకర్లు, కెవికె శాస్త్రవేత్తలతో అన్ని రంగాలకు చెందిన రైతుల గురించి కలెక్టర్ చర్చించారు. పంట పరిమితులతో పాటు ఆక్వా, డైరీ, ఉద్యాన రంగంలో రుణ పరిమితుల మీద ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రైతు బంధు డబ్బులను ఎట్టి పరిస్థితులలో ఎక్కడా ఏ బ్యాంకర్ కూడా పంట రుణానికి సర్దుబాటు చేయకూడదని, ఒక వేళ చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంట రుణాలు మంజూరు కాని రెన్యూవల్‌కు గాని ఏ బ్యాంకర్స్ రైతుల పట్టాదారు పాసుపుస్తకం తీసుకోకూడదని, అలా తీసుకుంటే తెలంగాణ పట్టాదారు చట్టం క్రింద నేరంగా పరిగణించబడుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా మార్టిగేజ్ చేయించిన తరువాత రైతుల పాసు పుస్తకాలను బ్యాంక్ వారి వద్ద ఉంచుకోకూడదని తెలిపారు. ఏమైన వివరాలు ఉంటే ఈసిలో నమోదు చేయాలే గాని పట్టాదారు పాసుపుస్తకం తీసుకోవద్దని, ఆ ప్రకారం క్రింది స్థాయిలో పని చేసే సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వవలసిందిగా జిల్లా స్థాయి బ్యాంకర్లకు కలెక్టర్ సూచించారు. యాసంగి 2023 సంవత్సరంలో పూర్తి స్థాయి సన్నద్ధంగా ఉన్నందున రైతులకు సకాలంలో పంట రుణాలు మంజూరు చేయవల్సిందిగా సూచించారు. అదేవిధంగా రైతులు కూడా రెన్యూవల్ చేయించుకోవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, ట్రైని కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, నాబార్డ్ ఎజిఎం మనోహర్‌రెడ్డి, ఎల్డియం అంజనేయులు, డిఏవో శ్రీధర్, కెడిసిసిబి సిఈవో సత్యనారాయణ, ఈవిహెచ్‌వో నరేందర్, యుబిఐ ఆర్ఎం వంశీకృష్ణ, వివిధ బ్యాంకుల సిబ్బంది, రైతులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జనవరి 11లోపు ప్రొవిజనల్ మెరిట్ జాబితాపై
# అభ్యంతరాల స్వీకరణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో భర్తీ చేస్తున్న వైద్య శాఖ పరిధిలోని పల్లె దవాఖానా ఎంఎల్‌హెచ్‌పి పోస్టుల ప్రొవిజనల్ మెరిట్ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే జనవరి 11 సాయంత్రం 5గంటల లోపు తెలియజేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలో గల పల్లె దవాఖానాలో ఖాళీగా ఉన్న ఎంఎల్‌హెచ్‌పి పోస్టుల ఉద్యోగ ప్రకటనకు సంబంధించి ప్రొవిజనల్ మెరిట్ జాబితాను ఈ నెల 10న ఉదయం 11గంటలకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం పెద్దపల్లి నోటీసు బోర్డు, జిల్లా వెబ్ సైట్‌లో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. సదరు జాబితాలో అభ్యంతరాలు ఉన్న వారు సంబంధిత డాక్యుమెంట్ జనవరి 11 సాయంత్రం 5గంటల లోపు పరిష్కరించుకోవాలని, తదుపరి జాబితాలో ఎలాంటి సవరణలు ఉండవని డిఎంఅండ్‌హెచ్ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అసోసియేషన్ క్యాలెండర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్, నలీం, విశ్వ ప్రసాద్, మైత్రి, సునంద, లాయిడ్ అలీ, అంజయ , సంబంధిత అధికారులున్నారు.



## కలెక్టరేట్ ఎదుట మూడు గ్రామాల రైతుల నిరసన



**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :** తన వ్యవసాయ భూముల సర్వే నంబర్లను రిక్రియేషన్ జోన్,ఓపెన్ ప్లేస్ పార్క్ జోన్,పబ్లిక్,సెమీ పబ్లిక్ జోన్‌లలో చేర్చారని జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్, తిమ్మాపూర్, నర్సింగాపూర్, లింగంపేట, మోతె గ్రామాలకు చెందిన 200 మంది రైతులు కలెక్టరేట్‌కు తరలివచ్చారు. కలెక్టర్ రవికి వినతి పత్రం అందజేసి తన గోడు వెళ్ల బోసుకున్నారు. మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని కోరుతూ అర్బన్ మండలం తిప్పన్నపేట రైతులు కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు.మాస్టర్ ప్లాన్‌ను వ్యతిరేకిస్తూ అర్బన్,రూరల్ మండలం గ్రామాల్లో రైతులు ఆందోళన చేశారు.




# విపత్తుల నిర్వహణ పట్ల అవగాహన కలిగి ఉండాలి

**- అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ**

**- జనవరి 9 నుంచి 24 వరకు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం ద్వారా శిక్షణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో సంభవించే విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన శిక్షణ పొంది, ప్రజలకు సైతం విపత్తులు ఎదుర్కొనే అంశంపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం ద్వారా విపత్తులు సంభవించిన సందర్భంలో నిర్వహణ, ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై, ప్రజలకు కల్పించాల్సిన అవగాహనపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో విపత్తుల నిర్వహణను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వివరించేందుకు 10వ బెటాలియన్ ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం ఇన్‌స్పెక్టర్ బిట్టన్ సింగ్ ఆధ్వర్యంలో 18 ఎన్‌డిఆర్‌ఎఫ్ సభ్యులు జిల్లాకు వచ్చారని, 15 రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో అధికారులు పాల్గొంటూ అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ కె.నర్సింహామూర్తి, గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, ఎన్‌డిఆర్‌ఎఫ్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



